Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 22 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 20-01-2025 పేజీలు : 12 వెల : 2/-

# విశ్వనగరిలో 450 కోట్లతో ఐటీ పార్క్



- క్యాపిటల్ ల్యాండ్తో రేవంత్ బృందం ఒప్పందం
- వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూకుడు..
- ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన
- చివరి రోజుల వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు
- దావోస్కు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి బృందం
- నేటి నుంచి వరల్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో భాగంగా హైదరాబాద్లో 450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ముందుకొచ్చింది. సీఎం సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్లో మూడో రోజు పర్యటిస్తోంది. అందులో భాగంగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహా రాష్ట్ర బృందం సమావేశమైంది.అనంతరం పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు సంస్థ హైదరాబాద్లో 450 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దాంతో నగరంలో లక్ష చదరపు అడుగల విస్తీర్ణంలో ఐటీ పార్క్ను క్యాపిటల్ ల్యాండ్ నిర్మించనుంది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బ్లూ-చిప్ కంపెనీల డిమాండ్కు అనుగుణంగా ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టనుంది. హైదరాబాద్లోని ప్రముఖ బిజినెస్ పార్కులైన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్, ఎవ్యాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ వంటివి క్యాపిటల్ ల్యాండ్ నిర్మించినవే.

హైదరాబాద్లో ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చే విధంగా 25 మెగా వాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ రెండో దశ నిర్మాణాన్ని ఈ ఏడాది ప్రారంభించి 2028కి పూర్తి చేసేలా ప్రణాళిక చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రగతి శీల విధానాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోందని క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ హబ్గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి కానుందని వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్ కు బయలుదేరారు. సోమవారం దావోస్ కు చేరుకునిఅక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయలుదేరింది.

సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్,

మిగతా 2లో

# నిష్పాక్షిక ఎన్నికలకు ఇసి నిబద్ధం

- ఇసిని కొనియాడాలి
- ప్రజల శక్తి పటిష్ఠతకు టెక్నాలజీ బలాన్ని ఇసి వినియోగించింది
- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ
- 25 ఇసి వ్యవస్థాపక దినం




**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని కొనియాడారు. ప్రజల శక్తిని సుదృఢం చేసేందుకుఇసి టెక్నాలజీ బలాన్ని వినియోగించిందని, నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియ పట్ల తన నిబద్ధతను ప్రదర్శించిందని ప్రధాని మోడీ శ్లాఘించారు. జాతీయ వోటర్ల దినోత్సవంగా పాటిస్తున్న ఈ నెల 25 ఇసి వ్యవస్థాపక దినానికి ముందు మోడీ తన నెలవారీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ను ప్రశంసించారు. బిజెపి పట్ల పక్షపాత వైఖరితో ఇసి వ్యవహరిస్తున్నదని ప్రతిపక్షాలు తరచు విమర్శిస్తున్న నేపథ్యంలో కమిషన్పై మోడీ ప్రశంసలు కురిపించడం గమనార్హం. జనవరి 25 ముఖ్యమైన తేదీ అని, అదే తేదీన భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భవించిందని మోడీ తెలియజేశారు. రాజ్యాంగ నిర్మాతలు

మిగతా 2లో

# ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..?

- ప్రజాపాలన దరఖాస్తులకూ రేషన్ కార్డులు
- ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం
- మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్ :** కుల గణన దరఖాస్తులతోపాటు, ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం అని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్రావు పేర్కొన్నారు. ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..? అని ప్రశ్నించారు. పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదాయ పెంపు విషయంలో

మిగతా 2లో

# ఆ విధ్వంసం గురించి చింతించొద్దు

- మోడీ, చంద్రబాబు నాయకత్వంలో మూడింతల ప్రగతి సాధిస్తాం
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారు
- ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం
- ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హెూం మంత్రి అమిత్షా



**అమరావతి :** విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని కేంద్ర హెూంమంత్రి అమిత్షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తుచేశారు. ఆదివారం విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్షా పాల్గొని ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో

మిగతా 2లో



# పసుపు బోర్డు ప్రారంభానికి పిలవకపోవడం బాధాకరం: ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్ :** పసుపు బోర్డు ప్రకటనను స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం పసుపు బోర్డుపై కవిత మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. బోర్డు ప్రారంభ కార్యక్రమానికి మమ్మల్ని పిలవకపోవడం చాలా బాధాకరమని ఆమె అన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు తీరును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. పసుపు బోర్డ్ పోరాటం

మిగతా 2లో

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల జీవితాల్లో వెలుగులు



**హైదరాబాద్:** ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ, క్యాలండర్ను ఆదివారం మంత్రి ఆవిష్కరించారు. ఆ సంస్థ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గ్యారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని కోరారు. కూడు గూడు గుడ్డ..గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అలాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి

మిగతా 2లో

# రాహుల్ గాంధీ రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు: కిషన్ రెడ్డి వ్యంగ్యం



2లో

- ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ రాష్ట్రానికి రావాలన్న కిషన్ రెడ్డి
- ఎన్నికల హామీలపై రేవంత్ మోసం చేస్తున్నారని విమర్శ
- కాంగ్రెస్ నేతలు గాంధీ కుటుంబ భజన చేస్తుంటారని వ్యాఖ్యలు
- రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా



# పోలవరం, అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తాం: చంద్రబాబు

**అమరావతి :** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ పూర్తిగా ధ్వంసమైందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని బాగుచేయడానికి.. వినూత్న పద్ధతుల్లో ముందుకు వెళ్లాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సూచించారని తెలిపారు. కృష్ణా జిల్లా కొండపావులూరులో ఆదివారం జరిగిన ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ పునరుద్ధరణకు కేంద్ర సహకారం మరింత కోరుతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో

మిగతా 2లో

# నిష్పాక్షిక ఎన్నికలకు ఇసి నిబద్ధం

ఇసికి అత్యంత ముఖ్యమైన స్థానం ఇచ్చారని, ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యానికి సమాన ప్రాముఖ్యం ఇచ్చారని ఆయన తెలిపారు. '195152లో దేశంలో తొలి ఎన్నికలు నిర్వహించినప్పుడు దేశ ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందా అని కొంత మంది సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మన ప్రజాస్వామ్యం అన్ని భయాందోళనలనూ తప్పుగా నిరూపించింది. ఏమైనా భారత్ ప్రజాస్వామ్య మాత' అని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దాల్లో కూడా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠం అయిందని, పరిఢవిల్లిందని ప్రధాని స్పష్టం చేశారు. 'ఇసికి ధన్యవాదాలు తెలియజేయాలని అనుకుంటున్నాను. అది ఎప్పటికప్పుడు మన వోటింగ్ ప్రక్రియను ఆధునికీకరించి, పటిష్ఠం చేసింది.

ప్రజల శక్తికి మరింత బలం చేకూర్చేందుకు టెక్నాలజీ బలాన్ని కమిషన్ ఉపయోగించింది. నిష్పాక్షిక ఎన్నికల పట్ల దాని నిబద్ధతకు ఇసిని అభినందిస్తున్నాను' అని మోడీ చెప్పారు. 'దేశ ప్రజలు ఎల్లప్పుడూ గరిష్ఠ సంఖ్యలో తమ వోటు హక్కు వినియోగించుకోవాలని, దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం కావాలని, ఈ ప్రక్రియను సుదృఢం చేయాలని విజ్ఞప్తి చేయదలిచాను' అని ప్రధాని మోడీ ఈ ఏడాది తన తొలి 'మన్ కీ బాత్'లో చెప్పారు. ఈ నెల చివరి ఆదివారం రిపబ్లిక్ దినోత్సవం జరగనున్నందున మూడవ ఆదివారమే ఆయన ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతిపక్షాల విమర్శలు, ఎలక్ట్రాన్ వోటింగ్ యంత్రాల (ఇవిఎంల) నిష్పాక్షికతపై ప్రశ్నల నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. మోడీ వ్యాఖ్యలను ఇవిఎంలకు ధ్రువీకరణగా భావించవచ్చు.

**ఈ ఏడాది రిపబ్లిక్ దినోత్సవం ఎంతో విశిష్టమైనది**

ఈ ఏడాది రిపబ్లిక్ దినోత్సవ అత్యంత ప్రత్యేకమైనదని, అది భారత రిపబ్లిక్ 75వ వార్షికోత్సవం అని మోడీ పేర్కొన్నారు. 'మనకు పవిత్ర రాజ్యాంగాన్ని ఇచ్చిన రాజ్యాంగ సభ మహామహులకు నా జోహార్లు. రాజ్యాంగ సభ సమయంలో అనేక అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆ చర్చలు, రాజ్యాంగసభ సభ్యుల భావనలు, వారి మాటలు మనకు గొప్ప వారసత్వ సంపద' అని మోడీ చెప్పారు. రాజ్యాంగ సభ సభ్యులు ముగ్గురు చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, బిఆర్ అంబేద్కర్, శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రోత్సహించిన విలువల గురించి ప్రధానంగా ప్రస్తావించేందుకు వారి స్వల్ప ఆడియో క్లిప్‌లను ప్రధాని వినిపించారు. ప్రతి ఒక్కరి ప్రయోజనార్థం అంతా సంఘటితంగా కృషి చేయాలని అంబేద్కర్ పిలుపు ఇవ్వగా మానవత్వ విలువల పట్ల భారత్ నిబద్ధత గురించి ప్రసాద్ నొక్కిచెప్పారని మోడీ వివరించారు. ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళా గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, వివిధ కులాలు, మతాలకు చెందిన ప్రజలు సంఘటితం అయ్యారని తెలియజేశారు. అక్కడ ఏవిధమైన వివక్షా లేదని ఆయన చెప్పారు.

ఈ భక్తుల బృహత్తర సమ్మేళనంలో యువజనుల విస్తృత భాగస్వామ్యం స్పష్టంగా కానవస్తోందని, ఇది నాగరికత మూలాలను పటిష్ఠం చేస్తుందని, బంగారు భవితకు భరోసా ఇస్తుందని మోడీ పేర్కొన్నారు. ఈ ఉత్సవం విశ్వ జనాదరణ ప్రతి భారతీయునికి గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ నెల రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ పర్వం తొలి వార్షికోత్సవాన్ని పుష్య శుక్ల ద్వాదశి నాడు నిర్వహించారని కూడా ఆయన తెలిపారు. 'ఈ ఏడాది పుష్య శుక్ల ద్వాదశి ఈ నెల 11న పడింది. ఆ రోజు లక్షలాది మంది శ్రీరాముని భక్తులు అయోధ్యలో రామ్ లల్లాను దర్శించుకుని, ఆయన ఆశీస్సులు పొందారు' అని మోడీ చెప్పారు.

ఈ ఏడాది ఆరంభంలోనే భారత్ అంతరిక్ష రంగంలో అనేక చరిత్రాత్మక విజయాలు సాధించిందని కూడా మోడీ తెలియజేశారు. 'భారత స్పేస్‌టెక్ స్టార్టప్, బెంగళూరు కేంద్రంగా గల పిక్సెల్ భారత తొలి ప్రైవేట్ ఉపగ్రహ సముదాయం 'ఫైర్‌ఫ్లై'ని ప్రయోగించిందని తెలిపేందుకు గర్విస్తున్నాను' అని ఆయన చెప్పారు. ఈ విజయం భారత్‌ను ఆధునిక అంతరిక్ష టెక్నాలజీలో సారథిని చేయడమే కాకుండా ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక పెద్ద ముందడుగు కూడా అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

కొన్ని రోజుల క్రితం భారతీయ శాస్త్రవేత్తలు ఉపగ్రహాల స్పేస్ డాకింగ్‌ను నిర్వహించారని కూడా మోడీ ఈ కార్యక్రమంలో తెలిపారు. అంతరిక్షంలో తయారీ కోసం కొత్త టెక్నాలజీలపై ఐఐటి మద్రాసు ఎక్స్‌టిఇఎం కేంద్రం ఏవిధంగా కృషి చేస్తోందో కూడా మోడీ ప్రధానంగా ప్రస్తావించారు.

# ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..?

ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా కెసిఆర్ ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60 వేలు, పట్టణంలో 75 వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50 వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని పేర్కొన్నారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5 ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారని, దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కెసిఆర్ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితితోపాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్పాదాయ వర్గాలు, పేదలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేశారు. పల్లెల్లో అయినా పట్టణంలో అయినా కూలీ ఎక్కడైనా నిరుపేదే అని పేర్కొన్నారు. కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరారు. నిరుపేదలకు ఆసరాగా ఉండే రేషన్ కార్డు జారీ ప్రక్రియలో ప్రభుత్వం కోతలు విధించడం సరికాదని హరీష్‌రావు హితవు పలికారు.

# ఆ విధ్వంసం గురించి చింతించొద్దు

కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ అండదండలు ఉన్నాయని, నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తామని స్పష్టం చేశారు. ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తామన్నారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసిందని, హడ్కో ద్వారా అమరావతికి రూ.27వేల కోట్ల సాయం అందిస్తున్నామన్నారు.ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని, 2028లోపు ఏపీ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తామన్నారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా అన్నారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని, ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు.

**కేంద్రం సహకారంతో 'వెంటిలేటర్' నుంచి బయటపడ్డాం : సీఎం చంద్రబాబు నాయుడు**

ఏ విపత్తు వచ్చినా ఎన్డీఆర్ఎఫ్ మొదట గుర్తొస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. జపాన్, నేపాల్, తుర్కియేలో ప్రకృతి విపత్తులు వచ్చినపుడు సేవలు అందించిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర యంత్రాంగం పరిష్కరించలేని సమస్యలను ఎన్డీఆర్ఎఫ్ పరిష్కరించిందని చెప్పారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. 5 రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చేలా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం) ప్రాంగణాన్ని ఏర్పాటు చేశాం. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎం ప్రాంగణాలకు 50ఎకరాల భూమి కేటాయించామని, వీటిని పూర్తిచేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దేశంలో సమస్యల పరిష్కారానికి అమిత్‌షా పట్టుదలతో కృషిచేస్తున్నారని, శాంతిభద్రతలు కాపాడటం సహా చాలా విషయాల్లో ఆయన వినూత్నంగా ఆలోచిస్తారన్నారు. కొన్నిసార్లు అమిత్‌షా పనితీరు చూస్తే తనకు అసూయ కలుగుతుందని, ఏపీ పునర్నిర్మాణంలో వినూత్నంగా ముందుకెళ్లాలని అమిత్‌షా సూచించారని, ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించామన్నారు. ఎన్నికల సమయానికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆ స్థితి నుంచి బయటపడింది. ఏపీ ఇంకా కోలుకోలేదు. రాజధాని అమరావతికి కేంద్రం నుంచి రూ.15వేల కోట్లు ఇచ్చారు. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్ల ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారన్నారు. ఇటీవల విశాఖ రైల్వేజోన్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులు జరుగుతున్నాయని, కేంద్రం మద్దతుతో ఏప్రిల్ 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తామని చంద్రబాబు తెలిపారు.

**లక్షల మంది ప్రాణాలు కాపాడారు : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. మనుషులతో పాటు మూగజీవాల ప్రాణాలనూ రక్షించిందని చెప్పారు. ఇప్పటి వరకు వారు 18,000లకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించినట్లు వివరించారు. విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు సహాయం ప్రకటించినందుకు, అదేవిధంగా గత ఆర్నెళ్లలో రాష్ట్రానికి కేంద్రానికి అందించిన సహాయానికి థ్యాంక్స్ చెబుతున్నట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రమాదాల నుంచి లక్షల మందిని ఎన్డీఆర్ఎఫ్ కాపాడిందన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్, అచ్యుతాపురం సెజ్ ఘటనలు, విజయవాడ వరదల సమయాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందించిన సేవలను పవన్ గుర్తుచేశారు. దక్షిణ భారత్‌కు సంబంధించి ఎన్డీఆర్ఎఫ్ ప్రధాన కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడంపై ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఎన్డీఆర్ఎఫ్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్ : కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో నిర్వహించిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం 20వ వ్యవస్థాపక దినోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

ముందుగా నూతన ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణాన్ని హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులతో కలిసి నారా లోకేష్ పరిశీలించారు. సంస్థకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అనంతరం ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ఇతర నేతలతో కలిసి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్కనాటారు. విపత్తుల సమయంలో ఎలా ఎదుర్కోవాలో విన్యాసాల రూపంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రదర్శనను వీక్షించారు.

అనంతరం తిరుపతి రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇతర నేతలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు దగ్గరుండి మంత్రి నారా లోకేష్ వీడ్కోలు పలికారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి.. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఏమన్నారు..?!



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటనతో మహారాష్ట్ర సర్కార్‌పై విపక్షాలు తీవ్రంగా మండి పడుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించాయి. కానీ, దీనిపై డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందిస్తూ.. సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తికి అదొక సెలబ్రిటీ ఇల్లన్న సంగతి తెలియదన్నారు. 'ముంబైలో శాంతిభద్రల విషయమై ప్రభుత్వంపై బురద చల్లేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. వాస్తవంగా సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటనలో నిందితుడికి అది ఓ సెలబ్రిటీ ఇల్లన్న సంగతి తెలియదు. బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చి కోల్‌కతాలో నివాసం ఉంటున్నారు. తర్వాత కుటుంబంతో పాటు ముంబైకి మకాం మార్చాడు. కేవలం దొంగతనం కోసమే సైఫ్ ఇంట్లోకి ఆయన వచ్చాడు. అంతే కానీ నిందితుడికి అసలు సంగతి తెలియదు' అని అజిత్ పవార్ వ్యాఖ్యానించారు. బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంట్లో ఈ నెల 16 తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ ఘటన జరిగింది. ఆయన, ఆయన కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా దుండగుడు సైఫ్ చిన్న కొడుకు జేహ్ గదిలోకి వెళ్లాడు. అతడ్ని చూసిన జేహ్ కేర్ టేకర్ కేకలేయడంతో అక్కడికి చేరుకున్న సైఫ్‌కు, ఆగంతకుడికి మధ్య పెనుగులాట జరిగింది. దీంతో సైఫ్ అలీఖాన్ తీవ్రంగా గాయ పడ్డాడు.

# రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి జాబితా రెడీ కాలేదు : భట్టి విక్రమార్క



రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి లిస్ట్ తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏ లిస్ట్ అయినా గ్రామాల్లోనే తయారవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు.రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నాం: భట్టి విక్రమార్క భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు ఇస్తాం ఈ నెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు ఇచ్చామని చెప్పారు. ఈ నెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని పునరుద్ఘాటించారు.

# విశ్వనగరిలో 450 కోట్లతో ఐటీ పార్క్

సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు.

విజయవంతమైన సింగపూర్ పర్యటన : సింగపూర్‌లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

# పసుపు బోర్డు ప్రారంభానికి పిలవకపోవడం బాధాకరం: ఎమ్మెల్సీ కవిత

ప్రారంభించిందే తామని.. ఎంపీ అరవింద్ వెకిలిమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే స్పైసెస్ బోర్డు ఏర్పాటైందని.. పసుపు రైతుల కోసం త్రిముఖ వ్యూహం ఉండాలన్నారు. పసుపు పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కవిత అన్నారు. కాగా, పసుపు రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డును ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# పోలవరం, అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తాం: చంద్రబాబు

ప్రస్తుతానికి వెంటిలేటర్‌పై నుంచి రాష్ట్రం బయటపడిందన్నారు. ఇంకా అనారోగ్యంతో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. పోలవరం, అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. విశాఖ ఉక్కుకు కేంద్రం ప్రాణం పోసిందని.. నదుల అనుసంధానం, బనకచర్ల ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు కేంద్రం నుంచి సహకారం కావాలి సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా,డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల జీవితాల్లో వెలుగులు

ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ, క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నిక్ల ప్ర్చారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాల్లో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇళ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖల్లో విలీనం చేసిందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల నిర్మాణం, అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందన్నారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గ్యారంటీల పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల థకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని,దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సేనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు : కిషన్ రెడ్డి వ్యంగ్యం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ గాంధీ రాష్ట్రానికి రావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు 100 రోజులు ఎప్పుడో పూర్తయ్యాయని, వీటి అమలుపై రాహుల్ గాంధీ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. "జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు... నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, వృద్ధులు, రైతులు, దళితులకు ఇచ్చిన హామీలపై ఏంచేశారు? ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి మోసం చేస్తుంటే... ప్రజల దృష్టి మళ్లించేందుకు రాజ్యాంగం పేరిట ఆందోళనలు చేపడుతున్నారు. భారత రాజ్యంపై పోరాటం అంటూ రాహుల్ గాంధీ భారత రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు. మన దేశంలో అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనే. అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణమైన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీనే. కానీ, బీజేపీ సర్కారు అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్ నేతలకు ఎప్పుడూ గాంధీ కుటుంబ భజన తప్ప మరో నేతను గౌరవించే సంస్కృతి లేదు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 సీట్లు ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బార్ లైసెన్సుల పేరిట మోసం.. నిందితుడు అరెస్ట్



**శేరిలింగంపల్లి, జనవరి 19 :** బార్ అండ్ రెస్టారెంట్ల లైసెన్సులు ఇప్పిస్తానని మోసాలకు పాల్పడిని నిందితుడిని రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనకు ప్రభుత్వ పెద్దలు, ఎక్సైజ్ అధికారులు బాగా తెలుసని చెపుతూ కొందరు రాయదుర్గం పరిధిలో బార్ లైసెన్సుల అనుమతుల పేరిట ఇద్దరిని నమ్మించి రూ.80 లక్షల కాజేసిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసులో ప్రదాన నిందితుడు కొండంగల్‌కు చెందిన జీ.వెంకటపవన్‌తో పాటు ఎక్సైజ్ అధికారులుగా బాధితులతో మాట్లాడిన మరో ముగ్గురిని రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కాపేట ప్రాంతానికి చెందిన నాగార్జున, కొంపల్లి ప్రాంతానికి చెందిన ధర్మారెడ్డిలను వెంకటపవన్ నమ్మించి రూ. 80 లక్షలు తీసుకొని మోసం చేశాడు. దీంతో భాదితులు రాయదుర్గం పోలీసులను శనివారం ఆశ్రయించిన విషయం విదితమే. ఈ మేరకు నిందితుడు వెంకటపవన్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆదివారం అతడితో పాటు కేసుతో సంబంధం ఉన్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## ఎడిటోరియల్

# కార్చిచ్చు



కాలిఫోర్నియా గాలిలో బలంగా వ్యాపిస్తోన్న ఘాటైన కవురు వాసన. అంతులేని కార్చిచ్చుల వల్ల పెరుగుతున్న ఆందోళన%ౌ% కేవలం క్షణికమైన విపత్తు కాదు. భవిష్యత్‌ను కలవరపెట్టే అంశం. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో ప్రకృతి దృశ్యం మండుతున్న నారింజ, బూడిద రంగులతో కూడిన భయంకరమైన వస్త్రం కప్పినట్లుగా కనిపిస్తోంది. ఇళ్లు పొగమంచు శిథిలాలుగా మారాయి. పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు%ౌ% చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని, వ్యాధి నిరోధక శక్తిపై దాడి చేయడమే కాకుండా శ్వాస సంబంధ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను వ్యాప్తి చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల మున్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈ కార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. చిత్తడి ప్రాంతాల్లోనూ వాటి విజృంభణ సర్వసాధారణమైంది. ఈ ఏడాది తొలిరోజునే కులులోని తాండి గ్రామాన్ని భీకర అగ్నిప్రమాదం బూడిద కుప్పగా మార్చింది. ఈ దృశ్యానికి చలించిన సిమ్లాకు చెందిన యువ రచయిత సౌరభ్ చౌహాన్%ౌ% 'నిశ్శబ్దం తన గీతాన్ని అల్లిన కొండల దగ్గర/ క్రూరమైన మంట మసకబారింది/ శీతాకాలపు పట్టులో, అక్కడ మంచు పట్టుకుంటుంది/ కలలు కాలిపోయాయి, హృదయాలు చల్లగా మారాయి/ అగ్ని గర్జించింది, దాని నాలుక దయలేనిది/ ఏ ఆశను వదలని మృగం/ ఇళ్లు కూలిపోయాయి, రాయి నుండి ధూళి వరకు/ మండుతున్న గాలులకు జ్ఞాపకాలు కోల్పోయాయి' అంటాడు భావోద్వేగంతో.ముఖ్యంగా పర్యావరణ మార్పుల వల్ల సంభవించే వేడి, పొడి వాతావరణ పరిస్థితులే కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమౌతుంది. దీనివల్ల ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటోంది. మొక్కలతోపాటు జంతుజాలానికి, సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు, ఉభయచరాలు, సరీసృప జాతుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. గడ్డి, ఇతర మొక్క జాతులు కాలిపోతున్నాయి. మరోవైపు మనుషుల ఆరోగ్యంపైనా కార్చిచ్చు తీవ్ర ప్రభావం చూపుతోంది. దట్టమైన పొగ అస్థిరమైన కర్బన సమ్మేళనాలు, ఓజోన్, విష వాయువులు, సూక్ష్మజీవులు కలిసి వుంటాయి. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పాటు ఆస్తమాను కలిగించవచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పొడి నేలల్లో ఉండే కోక్సిడియోయిడ్స్ ఇమ్మిటిస్, కోక్సిడియోయిడ్స్ పోసాడాసి వంటి బ్యాక్టీరియా%ౌ% దుమ్ము, పొగతో మనుషుల్లోకి చొరబడతాయి. ఇవి జ్వరం, ఫ్లూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కలిగిస్తాయని కాలిఫోర్నియాలో వైల్డ్‌ల్యాండ్ అగ్నిమాపక సిబ్బందిపై జరిపిన ఓ అధ్యయనం వెల్లడించింది. ఈ కార్చిచ్చులను నిలువరించాలంటే%ౌ% పర్యావరణ మార్పులకు కారణమౌతోన్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలి. వాతావరణ మార్పులను నిలువరించేందుకు, పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. కార్చిచ్చుల వల్ల నాశనమైన అడవులను పునరుద్ధరించడంపై దృష్టి సారించాలి.

# అస్థిరతకూ అశాంతికి అసలు కారణమెవరు?

మాటిమాటికీ ఎన్నికలతో అభివృద్ధికి ఆటంకం అనీ అస్థిరత్వం అనీ ప్రధాని మోడీ, ఆయన వత్తాసుదారులు అదే పనిగా చెబుతున్నారు. పార్లమెంటులో నిబంధనలకు విరుద్ధంగా జమిలి బిల్లు ప్రవేశ పెట్టి బలం లేదని తెలుసు గనక వాయిదా వేసుకున్నారు. ఇందుకు సంబంధించిన భిన్న వాదోపవాదాలు ఒకటైతే అసలు ఈ హడావుడి చేసిన బిజెపి వారి గతం ఎట్టిదనే ప్రశ్న చాలా ఆసక్తి కలిగిస్తుంది. గత ముప్పై ఏళ్లలో అత్యధికంగా అస్థిరత్వంతో, అశాంతితో ఆటంకాలు కలిగించిన వారు ఎవరంటే వేలు బిజెపి వైపే చూపిస్తుంది. ఉంటే తాముండాలి. లేకుంటే మరొకరిని ఉండనివ్వకూడదనేది వారి రాజకీయ తాత్వికత. ఇక అధికారం కోసం మతతత్వం ప్రకోపింపచేయడం వారి సైద్ధాంతిక తాత్వికత. ఇందుకు ఉదాహరణలు లెక్కలేనన్ని. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు 1959లో కేరళ నంబూద్రిపాద్ ప్రభుత్వంతో మొదలెట్టి ఇష్టం లేని సర్కార్లను వరుసగా కూలదోసిన మాట నిజమే. కానీ ఈ విషయంలో బిజెపి రికార్డు మరో విధంగా హానికరమైందని గుర్తించవలసి వుంది.కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే తమ లక్ష్యమైనట్టు మాట్లాడే బిజెపి దాని పూర్వ రూపమైన జనసంఘం తాము లేని చోట్ల మరెవరూ వుండకూడదనే వైఖరినే అనుసరించాయి. ప్రతిపక్ష సంఘటన ప్రభుత్వాలు ఏర్పడిన చోట్ల కూడా తగవులతో మత కలహాలతో చిచ్చు పెట్టి పడగొట్టారు. 1967లో మొదటిసారి వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడగా బెంగాల్‌లోనూ కేరళలోనూ సిపిఎం నాయకత్వం వున్న చోట్ల తప్ప మిగిలిన చోట్ల ఇలాంటి సర్కార్లు ఏర్పడ్డాయి. అవేవీ పూర్తికాలం నిలిచింది లేదు. జనసంఘం నాయకులు రకరకాల పేచీలతో అస్థిరత్వం పాలు చేశారు. ఇక వామపక్ష సర్కార్లను కేంద్ర కాంగ్రెస్ రద్దు చేస్తూ వచ్చింది. ఈ నేపథ్యం చివరకు 1975లో ఇందిరా గాంధీ ఎమర్జన్సీ విధింపుతో పరాకాష్టకు చేరింది. దానికి తక్షణ ప్రత్యామ్నాయంగా జనతా పార్టీ ఏర్పడి అధికారంలోకి వచ్చింది. జనతా పార్టీలో జనసంఘం వున్నా ప్రజాస్వామ్య పరిరక్షణ కోణంలో సిపిఎం కూడా మద్దతునిచ్చింది. అయితే పూర్తి మెజార్టీతో జనతా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆరెస్సెస్ తరహా మత రాజకీయాలను పాఠ్య పుస్తకాలలో జొప్పించడమనే ఎజెండాతో వివాదం ప్రారంభమైంది. ఈ క్రమంలో చివరకు ఆరెస్సెస్ ద్వంద్వ సభ్యత్వం వదులుకోవడానికి వాజ్‌పేయి, అద్వానీల నాయకత్వంలో జనసంఘ్ వర్గం నిరాకరించడం వల్ల ఆ ప్రభుత్వం పడిపోయే స్థితి వచ్చింది. ఆ సమయంలో చరణ్‌సింగ్‌ను బలపర్చి జనతా పార్టీ చీలికకు కారకులైనారు. రాష్ట్రాలలోనైతే అన్ని చోట్లా ఈ ఇద్దరి తరపు నాయకులే చీలికలు తెచ్చి సగం సగం చొప్పున ముఖ్యమంత్రి పదవులు చేజిక్కించుకున్నారు. తర్వాత జనసంఘం వర్గం ఆయననూ వెన్నుపోటు పొడిచింది.

1980లో ఇందిరా గాంధీ తిరిగి అధికారంలోకి రాగలిగారు. వచ్చీ రాగానే ఆమె రాష్ట్రాలలో జనతా ప్రభుత్వాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లి విజయం సాధించారు. 80వ దశకం పొడుగునా బిజెపి లేకుండా కాంగ్రెస్ వ్యతిరేక కూటమి ఏర్పడాలన్నదే వామపక్షాల విధానంగా వుండేది. టిడిపి వ్యవస్థాపకుడు, ఎ.పి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వంటి వారు అందరూ కలసి వుండా లన్నా వామపక్షాలు విడిగానే వుంటూ వచ్చాయి. 1986లో రాజీవ్ గాంధీపై వి.పి సింగ్ తిరుగుబాటు తర్వాత మరోసారి జనతా తరహా ప్రయోగం జరగకుండా అడ్డుకోగలిగాయి. నేషనల్ ఫ్రంట్‌లోనూ బిజెపికి చోటు లభించలేదు. కాంగ్రెస్ ఓటమితో వి.పి సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు తమకు స్తానం లభించకపోవడం బిజెపికి మింగుడు పడలేదు. ఆయన మండల్ నివేదికను ఆమోదించడం అసలే నచ్చలేదు. దాంతో మండల్‌కు వ్యతిరేకంగా కమండల్ అంటూ అద్వానీ రథయాత్ర ప్రారంభించారు. ఆ అంశంపైనే ఆ ప్రభుత్వాన్ని పడగొట్టారు కూడా. వి.పి సింగ్ తర్వాత కాలంలో వాజ్‌పేయి ఏ మాత్రం బలం లేకున్నా సర్కారు ఏర్పాటు సంకేతాలిచ్చారు. తలుపులు తెరుచుకుని కూర్చున్నామన్నారు. కానీ ఎవరూ కలవలేదు. అలా రెండోసారి కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని వారే అస్థిరత్వం పాలు చేశారు. పి.వి నరసింహారావు హయాంలో దాగుడు మూతలాడుతూ బాబ్రీ మసీదును కూలదోసి ప్రపంచ వ్యాపితంగా నిరసనకు కారణమైనారు. ఆ సమయంలో వారి ఆధ్వర్యంలోని నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడం అనివార్యమైంది. మసీదు కూల్చివేత ఘటనల తర్వాత ఎన్టీఆర్ 1994లో బిజెపితో పొత్తుకు నిరాకరించారు. ఎన్టీఆర్‌పై తిరుగుబాటు చేసిన చంద్రబాబు నాయుడు నిలదొక్కుకునే వరకూ 1996 ఎన్నికల వరకూ వామపక్షాలతో లౌకిక పార్టీలతో వున్నారు. తర్వాత మాత్రం మారిపోయారు.

1996లో కాంగ్రెస్ బయటి నుంచి ఇచ్చే మద్దతుతో ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగల స్థితి వున్నా%ౌ%అధికారం కోసం ఆరాటంలో వాజ్‌పేయి ఏ మాత్రం మెజార్టీ లేకుండా కేవలం 160 సీట్లతో 1996లో సర్కారు ఏర్పాటు చేసి 13 రోజులలో అవమానకరంగా దిగిపోయారు. తర్వాత ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని సహించలేక రెండేళ్లలోనే కాంగ్రెస్‌తో కలసి కూలదోశారు. 1998లో వచ్చిన వాజ్‌పేయి ప్రభుత్వం చంద్రబాబు మద్దతు వల్ల 13 నెలలు నడిచినా బలం లేక కూలిపోయింది. ఇంత రాజకీయ అస్థిరత్వం, అశాంతి ఎవరిది మరి? కానీ ఆ కాలంలోనూ రాజ్యాంగాన్ని తిరగదోడేందుకు జస్టిస్ వెంకట్రామయ్య కమిషన్ వేసి విఫలయత్నం చేశారు. అధ్యక్ష తరహా పాలన మెరుగైందని అద్వానీ బాహాటంగా మాట్లాడారు. కార్గిల్ నేపథ్యంలో వాజ్‌పేయి 1999లో మూడోసారి కాస్త స్పష్టమైన ఆధిక్యతతో వచ్చినా ఆ కాలంలోనే గుజరాత్ మారణకాండతో సహా అనేక దారుణాలు జరిగాయి. తెహల్కా టేపుల వంటివి వచ్చాయి. తాముగా ఏడాది ముందే ఎన్నికలకు వెళ్లి భంగపడ్డారు. ఈ అస్థిరత్వమంతా ఎవరి పుణ్యం?

ఇక ఇప్పుడు జమిలి సామ్రాట్ నరేంద్ర మోడీ కార్యభూమి గుజరాత్ కథ చూద్దాం. వాజ్‌పేయి హయాంలోనే అక్కడ 1995లో కేశూభారు పటేల్ ముఖ్యమంత్రి కాగా మోడీ ఆరెస్సెస్ తరపున ప్రతినిధి. కేశూభారుతో శంకర్ సింగ్ వాఘేలా విబేధించడంతో ఆ ప్రభుత్వం ప్రతిష్టంభనలో పడిన పరిస్థితిని తాను ఉపయోగించుకున్నారు. మధ్యలో రాజీ అభ్యర్థిగా సురేష్ మెహతాను సి.ఎం ను చేసినా పెద్దగా నడిచింది లేదు. వాఘేలా స్వంతంగా పార్టీ ఏర్పాటు చేసి చీలిపోవడమే అందుకు కారణమైంది. 1998 ఎన్నికల నాటికి మళ్లీ కేశూభారు పటేల్‌ను తెచ్చినా నిలిచే పరిస్థితి లేకపోయింది. భూకంపం సహాయ కార్యక్రమాల్లో అవినీతికి పాల్పడ్డారనే కారణంతో 2001లో ఆయనను తప్పించి మోడీని సి.ఎం ను చేశారు. ఇదంతా ఏపాటి స్థిరత్వమో చూడొచ్చు. మోడీ హయాంలో గుజరాత్ మారణకాండ దేశాన్ని కుదిపేసింది. ప్రపంచం నివ్వెరపోయింది. ఆయనను దింపేయాలని వాజ్‌పేయి ఆయనను చూసి చంద్రబాబు అన్నారు గానీ తర్వాత తగ్గారు. ఇదిగో అలాంటి భయానక సమయంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లారు మోడీ. 2002 జులై 19న శాసనసభ తీర్మానం ఆమోదించిన గవర్నర్ భండారీ శాసనసభను రద్దు చేశారు. ఇప్పుడు 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అంటున్న ఈ అధినేత అప్పుడు తొందరగా ఎన్నికలు జరిపించాలని ఎన్నికల సంఘంపై ఒత్తిడి తేవడమే గాక రాజకీయ లీగల్ పోరాటం కూడా చేశారు. కేసులు వేశారు. మారణకాండ శరణార్థులు ఇంకా శిబిరాల్లో వుండగానే ఎన్నికలు పూర్తి చేసి గెలిచామనిపించుకున్నారు. అదో భయానక రాజకీయ క్రీడ. ఈ విజయం తర్వాత 2004 ఎన్నికల నాటికి జాతీయ తారగా బిజెపి ఆయనను ఊరేగించింది. అగ్రనేతలైన వాజ్‌పేయి, అద్వానీలు ఇద్దరినీ వెనక్కు నెట్టి నెమ్మదిగా తాను కేంద్ర స్థానంలోకి వచ్చారు.

మధ్యంతర ఎన్నికల ద్వారా వచ్చిన ఒక నేత ఒకే తేదీన అన్ని ఎన్నికలు జరపాలని పట్టు పట్టడంలో రాజకీయం ఏమిటో ఎవరికైనా అర్థమవుతుంది. ఈ కాలంలో ఎన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మారాయో ఎన్ని ఫిరాయింపులు జరిగాయో దేశమంతటికీ తెలుసు. ఈ మధ్యలో మెజార్టీ మతతత్వాన్ని, మసీదుల తగాదాలను రగిలించడం ఒకవైపు కార్పొరేట్ దోస్తీ మరో వైపు కాంగ్రెస్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు కాగా దొడ్డిదోవన ఫిరాయింపులతో ఇ.డి, సి.బి.ఐ, ఐ.టి త్రిశూల వ్యూహంతో ప్రభుత్వాలను కైవశం చేసుకోవడం మోడీ రాజకీయం. ఈ పూర్వ రంగంలో 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే జమిలి మంత్రం ప్రయోగం అనైతిక, అప్రజాస్వామిక రాజకీయాలకు ముసుగు మాత్రమేనన్నది స్పష్టం.

# ఎన్నాళ్లీ డోలిమోతలు?



%ఒక దేశం అభివృద్ధి చెందటం అంటే ఏమిటి? విద్య, వైద్యం, నివాసం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు అందరికీ అందుబాట్లో ఉండడం. వీటి లేమి కారణంగా ఏ ఒక్కరూ జీవనానికి ఇబ్బంది పడకుండా బతకడం. కానీ, ఆచరణలో మన అభివృద్ధి అత్యంత అసమంగా ఉంది. కనీస సదుపాయాలు కనీసంగా కూడా అందుబాట్లో లేక మన రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో, మారుమూల మైదాన గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల కోసం జనం అల్లాడిపోతున్న దీనస్థితి దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. డోలీల్లో కూర్చోబెట్టుకొని గర్భిణీలను, బాలింతలను మోసుకొస్తున్న హృదయవిదారక దృశ్యాలు తరచూ చోటు చేసుకోవడం%ౌ% డెబ్బరు ఐదేళ్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు వేస్తామని, డోలీ మోతల అవసరం లేకుండా చేస్తామని మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంకా మాట దశలోనే ఉంది. ఈలోగానే ఉత్తరాంధ్రలో ఆరేడు డోలీమోతల సంఘటనలు వెలుగు చూశాయి. అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం గూనలంక గ్రామానికి చెందిన గర్భిణీ బుధవారం పురిటినొప్పులు పడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు ఆమెని ఎనిమిది కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకు రావాల్సి వచ్చింది. కొండదారిని దాటి, రోడ్డుకు వచ్చాక అక్కడి నుంచి అంబులెన్సులో చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్చటం, అక్కడ సహజ ప్రసవం జరిగి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడం కొంత ఉపశమనం.ఏ సామాజిక, ఆర్థిక తరగతికి చెందిన తల్లికయినా బిడ్డకు జన్మనివ్వడం అనే ప్రక్రియ ప్రాణాంతకంగా మారకూడదు. ఎప్పుడేం జరుగుతుందోనన్న నరకయాతనకు గురి కాకూడదు. కానీ, కొండ ప్రాంతపు గిరిజన తల్లులకు ప్రసవవేదన ప్రాణం పోయేంత దారుణంగా మారిపోతోంది. వైద్యసేవలు అందుబాట్లో లేక, సహజ ప్రసవం జరగక, అత్యవసర స్థితి ముంచుకొచ్చిన సమయంలో మండల కేంద్రాల్లోని ప్రభుత్వాసుపత్రులకు తోడ్కొని పోవటమే పెద్ద గండంగా పరిణమిస్తోంది. నొప్పులు పడుతున్న గర్భిణీకి ఆ పరిస్థితే మహా నరకయాతన. అలాంటి స్థితిలో డోలీలో వేసుకొని, ఎగుడు దిగుడు దారుల్లో, రాళ్లూ రప్పల తోవల్లో, ఎండో వానో చలో వెంటాడే సమయాల్లో తరలించటం ఎంత దుర్భరం! ఎంత దయనీయ దుఃఖభరిత సందర్భం! ఈ దృశ్యాన్ని, దుఃఖాన్ని ఊహించుకుంటేనే మనసు విచలితమైపోతోంది. గిరిజన తల్లులు దశాబ్దాలు తరబడి ఈ బాధనీ, భయాన్ని అనుభవిస్తున్నారు. అనేక వందల సార్లు ఈ అసహాయ స్థితి, ఆర్తనాదమూ పాలకుల దృష్టికి వచ్చినా, చెవికి సోకినా పరిస్థితిని మార్చటానికి చేసింది దాదాపు శూన్యం. దేశంలో ఇప్పటికీ ఏటా 24 వేల మంది తల్లులు ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోతుండగా, అందులో అత్యధికులు కొండిపొంత నివాసితులే! రెక్కాడితేనే కానీ డొక్కాడని పేద తల్లులే! ప్రతి వెయ్యి మంది నవజాత శిశుమరణాల్లో దేశం సగటు 26 అయితే, 25 మరణాలతో మన రాష్ట్రం 23వ స్థానంలో ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవటానికి పాలకులు చాలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు మెరుగుపర్చాలంటే– మైదాన ప్రాంతాల వలె జనాభా సంఖ్యనో, జనసాంద్రతనో పరిగణనలోకి తీసుకోకూడదు. నివాస ప్రాంతాల భౌగోళిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వసతులు కల్పించాలి. సురక్షిత నీరు లేక, పోషకాహారం అందక అతిసార, విషజ్వరాలు వంటి సాధారణ జబ్బులకు గురై ఏటా వందలాది మరణాలు గిరిజన ప్రాంతాల్లో సంభవిస్తున్నాయన్న వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పటికప్పుడు గంభీరమైన ప్రకటనలు చేసి, ఆ తరువాత మరచిపోయే ధోరణికి పాలకులు స్వస్తి చెప్పాలి. మన్యంలో డోలీ మోతలు లేని విధంగా అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు 2047 విజన్ పత్రంలో స్వప్నావిష్కరణ చేశారు. ఆ కల సంగతి తరువాత. ముందు తగినన్ని నిధులు కేటాయించి, డోలీ మోతల్లేని, అకాల మరణాలు లేని స్థితిని సాధించాలి. నెలకొకసారి ఏజెన్సీలో బస చేసి, సమస్యలను పరిష్కరిస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. కేంద్రంలోని బిజెపి రకరకాల పేర్లతో గిరిజన ప్రాంతాల్లో మతోన్మాదం చొప్పించే ప్రణాళిక మీద ఎక్కువ శ్రద్ధ చూపుతుంది తప్ప– గిరిజనుల విద్య, వైద్యారోగ్యాల గురించి, కనీస సదుపాయాల కల్పన గురించీ పట్టించుకోవటం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా గట్టి చేతలను చేపడితేనే మన్యానికి డోలీమోతల వెతలు తప్పుతాయి.

# ఐదు లక్షల సి ఎస్ ఆర్ నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన చెన్నూర్ శాసనసభ్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి









**సత్యమేవ జయతే-మంచిర్యాల** మంచిర్యాల జిల్లా భీమారాం మండలం ఎల్ బి పేట లో ఐదు లక్షల సి ఎస్ ఆర్ నిధులతో సీసీ రోడ్డు పనులకు చెన్నూర్ శాసనసభ్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల్లో నన్ను రోడ్డు కావాలని డిమాండ్ చేశారు.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు ప్రారంభించాం అని అన్నారు.ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకు చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.. అనే హామీ ఇచ్చారు.మరియు భీమారం మండలం ఎలకేశ్వర్ గ్రామానికి చెందిన మడే మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన కార్యకర్తల కు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి భరోసా ఇచ్చారు.

# సర్వేల పేరిట కాలయాపన చేయకుండా నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### రాజకీయాలకు అతీతంగా పేదలకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలి

### గొంగళ్ళ రంజిత్ కుమార్

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్

**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల** జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదలకు మరియు రేషన్ కార్డుల మంజూరు విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ విషయాలు సేకరించి నిజమైన అర్హత కలిగిన పేదలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలని అందించాలని ఈరోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో అధికారులు నిజమైన పేదలకు,అర్హులకు ఇండ్లను మరియు రేషన్ కార్డుల మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలోగ్గకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అప్పుడే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు.జిల్లాలో అధికారిక పార్టీ గ్రూపుల తగాదాల వల్ల అర్హులైన వారికి ఇండ్లు మరియు రేషన్ కార్డులు అందకపోతే మాత్రం నడిగడ్డ హక్కుల పోరాట సమితి వారి తరపున నిలబడి పోరాడుతుందని గ్రామాలలో వాస్తవ విషయాలు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మరానన్న ఎమ్మెల్యే అభివృద్ధి పై దృష్టి పెట్టకపోవడం శోచనీయమని అన్నారు.ఈ




కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు రంగస్వామి,చిన్న రాముడు,భూపతి నాయుడు కుమ్మరి నాగేశ్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసి పోరాడుదాం

### మత్తు పదార్థాల నిర్మూలనకు కలిసి పోరాడుదాం

### పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్

**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రవాణా %ం% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. త్వరలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజు చిగురు మామిడి మండల కేంద్రంలో మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేష్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్ ఉపాధ్యక్షులు దూస రాజేందర్ కోడం కనకయ్య ముఖ్య సలహా దారు రైకనపాట శ్రీనివాస్, కొలగాని చందు ఏనుగుల శ్రీనివాస్ చిలుకదాసు



# కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు.. నిందితులు అరెస్ట్



**సత్యమేవ జయతే – భీమవరం** భీమవరంలో కిడ్నాప్ కేసును పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు ఛేదించారు. స్థానిక ఆక్వా వ్యాపారి సత్యనారాయణ అలియాస్ నాని కిడ్నాప్ కేసును ఆదివారం పోలీసులు సుఖాంతం చేశారు. ఈ కేసుకు సంబంధించి ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఐదుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.. గాలింపు చర్యలు చేపట్టారు. భీమవరానికి చెందిన సత్య ప్రసాద్, సురేష్ బాబు వద్ద ఆక్వా వ్యాపారి సత్యనారాయణ.. తక్కువ వడ్డికి నగదు తీసుకున్నాడు. అవి వడ్డీతో సహా రూ. 10 .70 కోట్లు అయింది. ఈ మొత్తం నగదు ఇవ్వాలంటూ సత్యనారాయణపై సత్యప్రసాద్, సురేష్ బాబులు తీవ్ర ఒత్తిడి చేశారు. ఈ నగదు ఇవ్వక పోవడంతో.. సత్యనారాయణ కిడ్నాప్‌కు ప్రణాళికలు రూపొందించారు. అందుకోసం అనంతపురంలోని కొందరిని సంప్రదించారు. దీంతో సత్యనారాయణను కిడ్నాప్ చేసిన నిందితులు.. కారులోనే చంపేస్తామని బెదిరించారు. దీంతో తన ఆస్తులు విక్రయించి.. నగదు ఇస్తానని హామీ ఇవ్వడంతో.. సత్యనారాయణను కిడ్నాపర్లు భీమవరం తీసుకు వచ్చారు. దీంతో భీమవరంలో నగదు ఇవ్వాలంటూ కత్తితో సత్యనారాయణను బెదిరిస్తుండగా.. పోలీసులు రంగ ప్రవేశం చేసి.. నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మూడు కార్లు, తొమ్మిది సెల్ ఫోన్లు, వాకిటాకి, చాకు, క్రికెట్ వికెట్లు, హాకీ స్టిక్స్ స్వాధీనం చేసుకున్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మహిళా సజీవ దహనం



**సత్యమేవజయతే నారాయణఖేడ్** సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం నాగధర్ గ్రామంలో దివ్యాంగురాలు కందిప్రేమల (48) ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున సిలిండర్ పేలింది ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగగా ఇంట్లో నిద్రిస్తున్న ప్రమీల సజీవ దహనం అయ్యారని స్థానికులు తెలిపారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు దీంతో నాగదర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## గుంటూరు జిల్లాలో కోకైన్ కలకలం..



**సత్యమేవ జయతే – గుంటూరు** గుంటూరు :గుంటూరు జిలలలో 8.5 గ్రాముల కోకైన్ ను సీజ్ చేసిన ఎక్సైజ్ శాఖ గుంటూరు పోలీసులు.. గుంటూరు శ్యామలా నగర్ వద్ద ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది.. రాష్ట్రంలో తొలి కోకైన్ కేసుగా నమోదు చేసిన పోలీసులు.. గుంటూరు నగరంలో ఒక్క గ్రామ్ కోకైన్ 6 వేల నుంచి 3 వేల రూపాయల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి..నల్లచెరువు కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటువంటి మాదక ద్రవ్యాలను నగరంలో అమ్మకాలు చేస్తున్నారు...7 ప్యాకేట్లల్లో ఉన్నటువంటి 8.5 గ్రాముల కోకైన్ ను సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు..

గంజాయి మాదక ద్రవ్యాలకు సంబంధించిన వివరాలు 14500 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరిన ఎక్సైజ్ అధికారులు...




## చెట్టు కింద అప్పుడే పురుడుపోసిన ఆడబిడ్డ



**సత్యమేవ జయతే – మాక్లూర్** మాక్లూర్ : అప్పుడే పుట్టిన ఆడ బిడ్డను వదిలేసిన సంఘటన మండల పరిధిలోని చిక్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఆదివారం తెల్లవారు జమున గ్రామ శివారులోని చెట్టు క్రిందా పసి పాపను అటు వైపు వెళ్లిన స్థానికులు గమనించి చూడగా బొడ్డు కూడా కత్తిరించాకుండా రక్తపు మరకలతో ఉన్న అప్పుడే పుట్టిన ఆడ బిడ్డను చూసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అ పసి కందును స్థానిక అంగన్వాడీ టీచర్ శమంతా ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ పసి కందు ను ఎవరు వదిలారు.? రాత్రి లేక తెల్లవారు జామున వదిలారా అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు మక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# డ్యామిట్ కథ అడ్డం తిరుగుతోంది ?

- పరస్పర బదిలీల్లో పంతుళ్లకు కొత్త చిక్కులు
- మొదట సై.. ఇప్పుడు నై అంటున్న టీచర్లు
- ఉమ్మడి జిల్లా నుంచి 104 మంది దరఖాస్తులు
- 5 కోట్లకుపైగా చేతులు మారిన డబ్బులు?
- అండర్ టేకింగ్ ఇవ్వడానికి వెనుకడుగు
- 31 వరకు రిటైర్డ్ అయ్యే వారే అధికం
- ఆ లోగా బదిలీ కాకుంటే పరిస్థితి ఏమిటన్న ఆందోళన
- షరతుకు ఓకే చెబితేనే 'అండర్‌టేకింగ్' ఇస్తామంటూ కండీషన్



**సత్యమేవ జయతే - కరీంనగర్** పరస్పర బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు ఉపాధ్యాయులకు కొత్త చిక్కులొచ్చి పడుతున్నాయి.ముందుగా అంగీకరించిన వారిలో కొంత మంది ఇప్పుడు వెనుకడుగు వేస్తుండడం.. మరికొంత మంది కొత్తకండీషన్లను తెరపైకి తెస్తుండడంతో కథ అడ్డం తిరుగుతున్నది. అంతా అయిపోయిందనుకునే సమయంలోరోజుకో ట్విస్ట్‌తో సదరు టీచర్లలో ఉత్కంఠ నెలకొంది. ఎలాగూ ఈ నెల 31లోగా రిటైర్డ్ అవుతున్నామనిభావించిన కొంత మంది పంతుళ్లు.. ముందుగా డబ్బులు తీసుకొని పరస్పర బదిలీల్లో ఎంత దూరమైనావెళ్లేందుకు ఓకే చెప్పినా.. ప్రస్తుతం వయోపరిమితి పెంపుపై వస్తున్న వార్తల నేపథ్యంలో వెనుకడుగు వేస్తున్నట్టు తెలుస్తున్నది. మరికొంత మంది ఈనెల 31లోగా పరస్పర బదిలీలు కాకపోయినా తాము తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేది లేదని, అందుకు అంగీకరిస్తేనే అండర్‌టేకింగ్ పత్రం డీఈవో కార్యాలయంలో ఇస్తామంటూ కొత్త కండిషన్ పెడుతున్నట్టు తెలుస్తున్నది. మొత్తంగా పరస్పర బదిలీల్లో కథ అడ్డం తిరిగిందనడానికి ఇవే నిదర్శనమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండగా, ప్రస్తుతం ఈ చర్చ ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం పరస్పర బదిలీలకు అవకాశమిచ్చింది. అందులో భాగంగా డిసెంబర్ ఒకటి నుంచి 31 వరకు దరఖాస్తులు సమర్పించుకునే వీలు కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా 925 మంది ఉపాధ్యాయలు పరస్పర బదిలీల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి 104 మంది దరఖాస్తు చేశారు. వీరిలో జగిత్యాల జిల్లా నుంచి 17 మంది, కరీంనగర్ 62, పెద్దపల్లి 16, రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 9 మంది ఉన్నారు. అయితే తాము కోరుకున్న చోటికి రావడానికి కొంత మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎంత మొత్తం వెచ్చించడానికైనా వెనుకాడడం లేదని తెలుస్తున్నది.విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఒక్కో ఉపాధ్యాయుడు 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఒప్పందాలు చేసుకున్నట్టు తెలుస్తున్నది. కొంతమంది అయితే ఏకంగా 12 లక్షల వరకు కూడా వెచ్చించడానికి ముందుకొచ్చినట్టు విశ్వసనీయ సమాచారం అందుతున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూస్తే ఈ పరస్పర బదిలీల్లో దాదాపు 5కోట్లపై చిలుకు ఇప్పటికే చేతులు మారినట్టు, అందుకు సంబంధించి ఒప్పందాలు పక్కాగా జరిగినట్టు తెలుస్తున్నది. కాగా, పరస్పర బదిలీల విషయంలో దరఖాస్తుదారుడు-1, దరఖాస్తుదారుడు-2 (అప్లికెంట్1, అప్లికెంట్-2) నుంచి అండర్‌టేకింగ్ పత్రాలను తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. ఈ పత్రాలను ఈనెల 17 నుంచి 22 వరకు సదరు ఉపాధ్యాయులు డీఈవో కార్యాలయంలో సమర్పించాలని చెప్పింది. ఈ పత్రాలను సేకరించి, ఆ జాబితాను పంపించాలని జిల్లా అధికారులను ఆదేశించింది.కొత్త చిక్కులుపరస్పర బదిలీలు అవుతాయని అందరూ భావిస్తున్న సమయంలో ప్రస్తుతం కొత్త చిక్కులు వచ్చి పడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కథ అడ్డం తిరుగుతున్నది. నిజానికి వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులు.. పట్టణప్రాంతాలకు వచ్చేందుకు ఎంత డబ్బులైనా ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలో ఈనెల 31న రిటైర్డ్ అయ్యే టీచర్ల వివరాలను తెలుసుకొని, వారితో ఒప్పందం చేసుకొని డబ్బులు అప్పగించినట్టు తెలుస్తున్నది. 'ఎలాగూ ఈనెల 31తో రిటైర్ అవుతున్నాం. ఉద్యోగ విరమణ ఎక్కడైతే ఏంటి?' అన్న కోణంలో ఆలోచించిన సదరు పంతుళ్లు, పరస్పర బదిలీల్లో ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆ మేరకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తయింది.ఇంతవరకు బాగానే ఉన్నా తాజాగా కథ అడ్డం తిరుగుతున్నది. ప్రధానంగా ఇటీవల ఉద్యోగుల వయో పరిమితి పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్న వార్తలు వస్తున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఓ ఫైల్ కదుపుతున్నదని, అందుకు కావాల్సిన వివరాలు సేకరిస్తున్నదన్న వార్తలు ఇటీవల బయటకు వచ్చిన విషయం తెలిసిందే. నిజంగానే వయో పరిమితి పెంచితే.. పరస్పర బదిలీల్లో తాము దూరం వెళ్లిన చోటే ఉద్యోగం చేయాల్సి వస్తుందన్న భయంతో ముందుగా అంగీకారం తెలిపిన చాలా మంది పంతుళ్లు వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తున్నది. ఇదే సమయంలో పరస్పర బదిలీల ఫైలుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలుపాల్సి ఉండగా, సీఎం విదేశీ పర్యటనల నేపథ్యంలో ఆలస్యమయ్యే అవకాశాలున్నాయన్న చర్చ ప్రస్తుతం నడుస్తున్నది. ఒకవేళ ఈ నెల 31లోగా ఈ ఫైలుకు ఆమోద ముద్ర లభించకపోతే ఏమిటన్న ప్రశ్నలు పలువురు టీచర్లలో ఉత్పన్నమవుతున్నాయి. దీంతో ఒప్పందం చేసుకున్న ఉపాధ్యాయులు.. ఇప్పుడు కొత్త వాదన తెరపైకి తెచ్చినట్టు తెలుస్తున్నది. చేసుకున్న ఒప్పందం ప్రకారం అండర్ టేకింగ్ ఇవ్వాలంటే.. ఈ నెల 31లోగా బదిలీలకు ఆమోద ముద్రపడినా.. పడకపోయినా సరే తమకిచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చేది లేదని, ఆ షరతుకు ఓకే అయితేనే అండర్‌టేకింగ్ ఇస్తామని చెబుతున్నట్టు తెలుస్తున్నది.

దీంతో ఔత్సాహిక ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఒకవేళ 31లోగా పరస్పర బదిలీలు జరక్కపోతే రెంటికి చెడ్డ రేవడిలా తమ పరిస్థితి మారుతుందన్న ఆందోళన కనిపిస్తున్నది. ప్రస్తుతం ఈ విషయం విద్యాశాఖలో హాట్‌టాపిక్‌లా మారింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎంత మంది అండర్‌టేకింగ్ పత్రాలు ఇస్తారో ఈ నెల 22 తర్వాత తెలుస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# చేతులు తడిస్తేనే మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు



-మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వారికి ఉద్యోగాలు ఇవ్వాలి.

ుమెడికల్ కళాశాలలో నిబంధనలు

పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి.

ుమెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి డిమాండ్

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద చేపడుతున్న నియామకాల్లో నిబంధనలు పాటించని అధికారులను ఉద్యోగం నుంచి తొలగించాలని అందులో పని చేసిన వారికి ఉద్యోగాలు కల్పించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచే స్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలని ఆయన అన్న లేనిపక్షంలో భవిష్యత్తులో ఏమన్నా జరుగుతే దీనికి బాధ్యత మెడికల్ కళాశాల అధికారులు వహించాల్సి వస్తుందని అన్నారు . ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు సదా నందం, మహేందర్, నాగరాజు, సునీత, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగార్జున, భాగ్యలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఎదుగుదల ఓర్వలేవ

# -తాత మధు పై మండిపడిన దొబ్బల సౌజన్య



**సత్యమేవ జయ-తే ఖమ్మం** మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఏస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప, గుంటి భవానీ,చంద్రకళ, గొడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ







**సత్యమేవ జయతే- జహీరాబాద్** ఈరోజు జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన

1. హగ్గెళ్ళి గ్రామానికి చెందిన త్రిశూల కు రూ.45,000/-
2. మల్చల్మ తాండా కు చెందిన శారద బాయి గారికి రూ.18,000/-
3. కాషింపూర్ గ్రామానికి చెందిన నర్సింహా రెడ్డి గారికి రూ.60,000/-
4. చిరాగ్ పల్లి గ్రామానికి కి చెందిన అభిషేక్ గారికి రూ.22,000/-
5. బూచినెల్లిలి గ్రామానికి చెందిన అలిగే సునీత గారికి రూ.60,000/-
6. దిడిగి గ్రామానికి చెందిన వీరన్న గారికి రూ.39,000/-
7. బూర్ధిపాడ్ గ్రామానికి చెందిన అశోక్ కుమార్ గారికి రూ.12,000/-
8. హుగ్గెల్లి గ్రామానికి చెందిన శిరీష గారికి రూ.11,000/-
9. మల్చల్మా గ్రామానికి చెందిన అబ్దుల్ రషీద్ గారికి రూ.37,500/-
10. హుగ్గెల్లి గ్రామానికి చెందిన నర్సింలు గారికి రూ.34,500/-
11. మల్చల్మా గ్రామానికి చెందిన షేక్ ఫరీద్ గారికి రూ.11,500/-
12. అర్జున్ నాయక్ తాండా చెందిన జ్యోతి గారికి రూ.12,000/-

మొత్తం 12 మంది లబ్దిదారులకు గాను
రూ.3,62,500/- విలువ గల చెక్కులను జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ మరియు మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు
అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ , మైనార్టీ అధ్యక్షులు వహీద్, తాజా మాజి ఎంపీటీసీ లు రాములు ,బస్వరాజ్ ,తాజా మాజి సర్పంచ్ లు కరణ్ రాజ్ ,అబ్రహం,దిడిగి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఖాసీం పూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి నాయకులు గులాబ్ సింగ్ దత్త రెడ్డి ,పిజి శంకర్ ,శ్రీనివాస్, రత్నం,మధు,సత్తార్ ,బి అర్ ఎస్వీ నాయకులు నవీన్ తేజా, సుమన్ , తదితరులు పాల్గొన్నారు .
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి మండల పార్టీ అధ్యక్షునికి మరియు నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# 87 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





**సత్యమేవ జయతే- సంగారెడ్డి**ఆదివారం టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గారి చేతులమీదుగా నియోజకవర్గం లోని 87 మంది లబ్ధిదారులకు సుమారు 50 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి ఆత్మకమిట చైర్మన్ ప్రభు సదాశివపేట మండల అధ్యక్షులు సిద్దన్న , మండల నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మునిపల్లి సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,కిరణగౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

సత్యమేవ జయతే

సోమవారం 20 జనవరి 2025

# సైబర్ నేరాలపై ప్రతి ఒకరికి అవగాహన అవసరం...





### - రాజ్ పుష్ప క్లబ్ హౌస్ లో సైబర్ నేరాల పై అవగాహన

### - ప్రజలకు అవగాహన కల్పించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు



రామచంద్రాపురం:సైబర్ నేరాల పై ప్రతి ఒకరికి అవగాహన అవసరమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు సూచించారు. ఆదివారం తెల్లాపూర్ పరిధిలోని రాజ్ పుష్ప క్లబ్ హౌస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ లో డిజిటల్ అరెస్టు పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజిపి శిఖా గోయెల్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు హరికృష్ణ, కె.వి ఎం ప్రసాద్, సూర్య ప్రకాష్, సంగారెడ్డి జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డిజిటల్ అరెస్టుల పై అవగాహన కలిగి ఉండాలని, పోలీసులు ఎవరు డిజిటల్ రూపంలో అరెస్టులు చేయరని, డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్ వస్తే సైబర్ నేరగాళ్ల నుండి వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. సోషల్ మీడియాను అదునుగా చేసుకుని సైబర్ నేరగాళ్లు యువత, సీనియర్ సిటిజన్, విద్యార్థులు అన్ని వర్గాల వారిని టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టకూడదని, గుడ్డిగా అపరిచిత వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను నమ్మకూడదని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరుగుతే వెంటనే 1930 కు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన గంట వ్యవధిలో (గోల్డెన్ అవర్) లో ఫిర్యాదు చేసినట్లయితే నగదు సీజ్ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు మదన్మోహన్, వేణుగోపాల్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిచెర్లలో అర్ధరాత్రి అక్రమంగా మొరం దందా .....

## అర్ధారాత్రి వేళల్లో అడ్డగోలు దందా చేస్తున్నారు



**సత్యమేవ జయతే - వరంగల్** వరంగల్ : అర్ధారాత్రి వేళల్లో అడ్డగోలు దందా చేస్తున్నారు. ప్రకృతి సిద్దమైన గుట్టలను కనుమరుగు చేస్తున్నారు. అధికారులకు తెలిసే ఈ దందా జరుగుతుందా అనే అనుమానాలను మొగిలిచెర్ల వాసులు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండా గుట్టలను తొలిచి నేలమట్టం చేసే ధైర్యం ఎవరు ఇచ్చారు. .

రెవిన్యూ అధికారులు మైనింగ్ అధికారులు ఇంత దందా జరుగుతున్నా నిద్ర పోతున్నారా లేదా నిద్ర పాయినట్టు నటిస్తున్నారా గ్రామస్తులు ఇండ్ల నిర్మాణాల కోసం మట్టి తెచ్చుకునుంటే దాడులు చేసి భయ భ్రాంతులకు గురి చేసే అధికారులకు కాంట్రాక్టర్లు చేసే మట్టి దందా కనిపించడం లేదా అంటూ ప్రశినిస్తున్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదా రాత్రీ పగలు అనకుండా యదేచ్ఛగా మొరం తోలుతుంటే వచ్చే ధుమ్మూ ధూళితో చంటి పిల్లలు, వృద్దులు రోగాల భారిన పడుతున్నారు శ్వాసకోస సంబధిత వ్యాధులు ఊపిరి తిత్తుల సమస్యలతో పాటు క్యాన్సర్ గా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు..

గ్రామస్తులు మట్టి గుట్టల నుంచి మట్టి తరలిస్తుండగా వచ్చే అనారోగ్య సమస్యల గురించి అనేక సార్లు గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే అనేక మంది వ్యాధులతో మంచం పట్టారు. ప్రాణాలు పోతున్నాయని మొర పెట్టుకున్నా అధికారులు కనికరం కూడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముడుపులిస్తే%ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడం లేదంటే కాంట్రాక్టర్ ఇచ్చే ముడుపులు తీసుకొని ఫిర్యాదులని బుట్ట దాకలు చేస్తున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నాతాధికారులు స్పందించి మొరం దందాను నిలిపి వేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మొగిలిచెర్ల వాసులు హెచ్చరిస్తున్నారు.

# మల్లన్న జాతర ప్రారంభం -తొలి రోజునే పోటెత్తిన భక్తులు

**సత్యమేవ జయతే - సిద్దిపేట**

సిద్దిపేట సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి జాతర వైభవంగా ప్రారంభమైంది. సంక్రాంతి తర్వాత వచ్చిన తొలి ఆదివారం జాతర ప్రారంభమవుతుంది. తొలివారం కావడంతో తమ కొంగుబంగారమైన కోర మీసాల మల్లన్నను దర్శించుకుంటున్నారు. రెండున్నర నెలలపాటు కొనసాగనున్న ఈ జాతర.. ఉగాదికి వచ్చే ఆదివారంతో ముగియనుంది.బ్రహ్మోత్సవాల్లో పట్నం వారం, లష్కర్ వారం, మహా శివరాత్రి రోజున నిర్వహించే పెద్ద పట్నం, అగ్నిగుండాలు ప్రముఖ కార్యక్రమాలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఆదివారం బోనాలుఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. పట్నం వేసి కల్యాణం జరిపించి మొక్కులు తీర్చుకుంటారు. పట్నం వారంతో ఉత్సవాలు ప్రారంభమై 12 ఆదివారాలు కొనసాగుతాయి. 12 ఆదివారాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు.

భక్తులకు విశిష్ట దర్శనం, శ్రీఘ్రదర్శనం, ధర్మ దర్శనం కల్పించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. పట్నం వారానికి ఆదివారం అధిక సంఖ్యలో హైదరాబాద్ భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. హైదరాబాద్‌కు చెందిన భక్తులు



మల్లన్న పేరిట సట్టీ దీక్షలను 41 రోజుల చేపట్టి, పట్నం వారం స్వామిని దర్శించుకున్న అనంతరం, దీక్షను విరమిస్తారు.పట్నం వేసి గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పిస్తారు. ఈ నెల 20న స్వామి వారి కల్యాణ వేదిక వద్ద పెద్ద పట్నం, అగ్నిగుండాల కార్యక్రమాన్ని హైదరాబాద్ ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో ఆలయ వర్గాల పర్యవేక్షణలో నిర్వహిస్తారు.

## సిలిండర్ పేలి దివ్యాంగురాలు సజీవ దహనం

**సత్యమేవ జయతే -సంగారెడ్డి**



సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలో విషాదం నెలకొంది. సిలిండర్ పేలి దివ్యాంగురాలు సజీవ దహనం అయింది. ఈ సంఘటన ఇవాళ తెరపైకి వచ్చింది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట (మం) నాగదర్ గ్రామంలో ఈ దారుణం జరిగింది. గ్యాస్ సిలిండర్ పేలి దివ్యాంగురాలు కంది ప్రేమల(48) సజీవ దహనం అయింది. ఈ దివ్యాంగురాలు ఒంటరిగా నివాసం ఉంటోంది.అయితే..గత రాత్రి వంట చేసుకునే సమయంలో మంటలు చెలరేగాయి. ఒకసారిగా మంటలు ఎగిసిపడి గ్యాస్ సిలిండర్ పేలిందని అంటున్నారు. దీంతో దివ్యాంగురాలు సజీవ దహనం అయింది. ఇక ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు.

## కామవ్వ మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతేనారాయణఖేడ్**కంగ్టి మండలం ముర్కుంజల్ గ్రామం లో కామవ్వ మాత విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆశీస్సులు పొందినారు వారికీ గ్రామస్థులు శాలువా తో సన్మానం చేశారు వారి వెంట మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్.వైద్యనాథ్. ఉత్తమ్ రావ్. మల్గొండ, సాయి గొండ, పుడ్లిక్ గొండ తదితర నాయకులు పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు

## పాఠశాలలోని నిర్మాణ పనులను పర్యవేక్షించిన మంత్రి










**సత్యమేవ జయతే- పుల్కల్** పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దేందుకు ఆరోగ్య మంత్రి దామోదర ప్రత్యేక చొరవతో అందోల్ నియోజకవర్గం, పుల్కల్ లోని కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రారంభించిన వంటగది, డిజిటల్ క్లాస్ రూమ్స్, భోజన శాల, ప్రహరీ గోడ, పేరెంట్స్ వెటింగ్ హాల్, మూత్రశాల, సెక్యూరిటీ రూమ్ నిర్మాణాలను స్వయంగా వెళ్లి పరిశీలించి త్వరలోనే అన్నీ పనులను పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ఆదేశాలు జారి చేశారు.

## ధ్యానం శిభిరంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామంలో రాధ సత్సంగ్ ఆశ్రమంలో ధ్యానం శిభిరం లో బ్రహ్మర్షి పితామహుడు పత్రిజీ ప్రసంగం వీక్షించి అందులో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు భాస్కర్ సేట్, మల్లేశం ,శంకర్ గౌడ్ గంగాధర్,అంజయ్య,రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## రేషన్ కార్డులపై ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది అని వారు ఎన్నికల్లో చెప్పినట్లుగా అన్ని పథకాలు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారుఅర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని లేని పక్షంలో ప్రజల తరపున పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ విఠల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ ఎంపిటిసి ముజమ్మిల్, మాజీ సర్పంచులు సంగప్ప,చెన్ బసప్ప, సుదర్శన్ పాటిల్, ఉబెద్ తదితరులు ఉన్నారు.

సత్యమేవ జయతే
సోమవారం 20 జనవరి 2025

### ఆత్మగౌరవ పోరాట ప్రతిమ పంజాగుట్ట బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానిక

### డాక్టర బి.ఆర్ అంబేద్కర్ స్టాట్యూ కమిటీ




**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : జైభీమ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 23 ఏప్రిల్ 2023 నుండి మొదలుపెట్టిన ప్రతివారం పూలమాల కార్యక్రమానికి ఈరోజు 19/జనవరి/ 2025 రోజున ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కదారం వినయ్ కుమార్ మరియు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య ,గారు వెంకటస్వామి, దాసరి ప్రభు, మైసే నాందేవ్, ఈరోజు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పుణ్య, భాను, ప్రకాష్ వ్యవస్థాపక అధ్యక్షులు పంజాగుట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్ కమిటీ
జై భీమ్ సొసైటీ

# ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే ...

### అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలి

### ఇదిమాల,మాదిగల సమస్య కాదు

### ఎస్సీవర్గీకరణకు మేధావుల సంఘీభావ సదస్సులో వక్తల ఉద్ఘాటన

### పలు ప్రజా సంఘాల, బిసి సంఘాల, రాజకీయ పార్టీల సంఘీభావం







**సత్యమేవ జయతే–ఖమ్మం, జనవరి 19 :** ఎస్సీ వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఇది మాల, మాదిగల మధ్య గొడవ కాదని, రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు. జాషువా సాహిత్య వేదిక, స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో "ఎస్సీ వర్గీకరణ – మేధావుల సంఘీభావ సదస్సు" ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు, కుల, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మాల, మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టడగు వర్గాలకు సమానంగా రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలతో పాటు ఎస్సీలోని అన్ని కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వే ద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని, వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. ఈ మేరకు ఎస్‌సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు, ఆప్ నుండి ఎన్.తిర్మల్, పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి గురుమూర్తి, జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు, ప్రముఖ సిఏ మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోంద్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే ...

- అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలి
- ఇదిమాల,మాదిగల సమస్య కాదు
- ఎస్సీవర్గీకరణకు మేధావుల సంఘీభావ సదస్సులో వక్తల ఉద్ఘాటన
- పలు ప్రజా సంఘాల, బిసి సంఘాల, రాజకీయ పార్టీల సంఘీభావం



**సత్యమేవ జయతే–ఖమ్మం, జనవరి 19 :** ఎస్సీ వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఇది మాల, మాదిగల మధ్య గొడవ కాదని, రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు. జాషువా సాహిత్య వేదిక, స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో "ఎస్సీ వర్గీకరణ – మేధావుల సంఘీభావ సదస్సు" ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు, కుల, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మాల, మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టడగు వర్గాలకు సమానంగా రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలతో పాటు ఎస్సీలోని అన్ని కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వే ద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని, వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. ఈ మేరకు ఎస్‌సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు, ఆప్ నుండి ఎన్.తిర్మల్, పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి గురుమూర్తి, జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు, ప్రముఖ సిఏ మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోంద్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర: భట్టి విక్రమార్క..



**సత్యమేవ జయతే–ఖమ్మం:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.."తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహాలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం.టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీద్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని" చెప్పారు.

# జగిత్యాల జిల్లాలో విషాదం.. ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి



**సత్యమేవ జయతే – జగిత్యాల** జగిత్యాల: ఆర్టీసీ బస్సు మహిళ మృతి చెందిన విషాదకర సంఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ వెళ్లే రోడ్డు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాలలోని బుడిగజం గాల కాలనీకి చెందిన తూర్పాక తిరుపతమ్మ (40) అనే మహిళ రోడ్డు దాటుతుండగా నిజామాబాద్–1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన తిరుపతమ్మను స్థానికులు జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే

**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామ సమీపంలోని తుప్పల వాగు పైన వంతెనను గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేశానని దాని కాంట్రాక్టులు పొంగులేటి నరసింహారెడ్డి గారికి రావడంతో అతను పనిని ప్రారంభించక ఆలస్యం చేసి ఇప్పుడు ప్రారంభించారు దానికి ఇప్పుడు ఉన్నా ఈ ఎమ్మెల్యే గారు నేను శాంక్షన్ చేయించానని అంటున్నారు అంటే ఎమ్మెల్యే మాటల్లో అర్థం ఎవరికో పుట్టిన బిడ్డను మా బిడ్డ అని ముద్దాడే ఈ కాంగ్రెస్ నాయకులు ఈ ఎమ్మెల్యే గారికి బాగా అలవాటయిపోయింది అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు అలాగే గత 70 సంవత్సరాల నుండి ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నారాయణఖేడ్ లో గ్రంథాలయం ఒక కిరాయి భవనంలో చిన్న గదిలో ఉండేది అని నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రంథాలయ భవనాన్ని శాంక్షన్ చేయించి



నిర్మింపజేసి ప్రారంభింప చేశానని ఇప్పుడు దానికి ఫోజులు కొడుతూ వీడియోలు పెడుతూ నేను చేశాను అని చెప్పుకోవడం ఈ ఎమ్మెల్యే గారికి సిగ్గుచేటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ భూపాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోచయ్య, నాయకులు శ్రీనివాస్, శంకర్ రావు, నాగారపు అంజయ్య, బేగారీ యాదగిరి, సుధాములు తదితరులు ఉన్నారు.

# పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సత్యమేవ జయతే పుల్కల్**పుల్కల్ ఉమ్మడి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు ఆదివారం నాడు పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను అలాగే మండల పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాలను. సింగూరు గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అని వారు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అట్టి కాంట్రాక్టర్ల కు తెలిపారు అంతేకాకుండా పుల్కల్ నుండి సింగూరు ప్రాజెక్టు వరకు వన్ వే హైవే రోడ్డును వేసేందుకు ప్రతిపాదనలు తయారుచేసి వెంటనే తమకు పంపించాలని ఆయన సంబంధిత అధికారులకు తెలిపారు. అందులో భాగంగా సింగూరు ఎడమ కాలువకు సీసీ పనులను ఈ నెల చివరిలోపు ప్రారంభిస్తామన్నారు అంతేకాకుండా సింగూరు ప్రాజెక్టు వద్ద పర్యటక కేంద్రాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ఏ ప్రభుత్వం చేయలేని పనులు కేవలం తమ ప్రభుత్వ హయాంలోనే జరుగుతున్నాయని ఆయన అన్నారు పుల్కల్ ఉమ్మడి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జోగిపేట ఆర్డిఓ పాండు. పుల్కల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. దుర్గారెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ చంద్రారెడ్డి బోయిని శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# డీఎంకే పార్టీలోకి కట్టప్ప కూతురు దివ్య రాక....

**సత్యమేవ జయతే – తమిళనాడు** తమిళనాడు : రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ సినీ నటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య సత్యరాజ్ అధికార డీఎంకే పార్టీలో చేరారు. ఇవాళ చెన్నైలో దివ్య%ౌ% ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సమక్షంలో డీఎంకే కండువా కప్పుకున్నారు. దివ్యకు డీఎంకే పార్టీలోకి సీఎం స్టాలిన్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం దివ్య మాట్లాడుతూ.. తాను చిన్నప్పటి నుంచి డీఎంకే విధానాల పట్ల ఆకర్షితురాలియ్యానని, ప్రజా సేవపై ఆసక్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడించారు. కాగా, దివ్య ఫుడ్ న్యూట్రిషనిస్టుగా పనిచేస్తున్నారు. ఈ అంశాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. తాను న్యూట్రిషనిస్టునని, డీఎంకే ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే పార్టీ అని%ౌ% ఆ పార్టీలో చేరడానికి ఇది కూడా ఓ కారణమని అన్నారు.



# తెలంగాణ పీపుల్ అసోసియేషన్ ఆఫ్ డాలస్ 2025 నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ప్లేనో నగరంలో వేడుకగా జరిగింది.

**సత్యమేవ జయతే – యుఎస్ఏ**

యుఎస్ఏ : తెలంగాణ పీపుల్ అసోసియేషన్ ఆఫ్ డాలస్(టీపాడ్) 2025 నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం వేడుకగా జరిగింది. అమెరికా టెక్సాస్‌లోని ప్లానో నగరంలోని ప్రతిష్టాత్మకమైన ఎలిగెన్స్ బాల్‌రూమ్‌లో ఈ వేడుక నిర్వహించారు. 2025లో టీపాడ్ చేయబోయే సమాజ సేవ, సాంస్కృతిక సుసంపన్నతను కాపాడే మిషన్‌కు బాధ్యత వహించే నాయకులు, కమిటీలను ప్రకటించారు. ఈ ప్రమాణ స్వీకార వేడుకను కోఆర్డినేటర్లు రత్న ఉప్పల, రేణుక చనుమోలు తమ ఆత్మీ య స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. అనంతరం టీపాడ్ నాయకత్వ బృందం జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా అమెరికా, భారత దేశ జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డు గ్రహీతకు సాదీలో ఐఐపీఏ సన్మానం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్:నూతన కార్యవర్గానికి అనురాధ మేకల అధ్యక్షత వహించనున్నారు. ఈ బృందంలో రూపాదేవి కన్నయ్యగారి ( మాజీ అధ్యక్షురాలు), శ్రీనివాస్ అన్నమనేని, లక్ష్మీ పోరెడ్డి, శ్రీధర్ వేముల, స్వప్న తుమ్మపాల, గాయత్రి గిరి, చక్రధర్ నారా, నిఖిల్ కందుకూరి, ప్రశాంత్ నామని, దీపికా రెడ్డి, అనూష వనం, రవి చెన్నూరి, సంతోశ్ రేగొండ, మాధవి ఓంకార్, స్నేహా రెడ్డి సభ్యులుగా ఉన్నారు.

ఆఫీస్ బేరర్లు :

ప్రెసిడెంట్‌గా అనురాధ మేకల, వైస్ ప్రెసిడెంట్‌గా రత్న ఉప్పాల, జనరల్ సెక్రటరీగా బాల గణవరపు, జాయింట్ సెక్రటరీగా రేణుక చనుమోలు, ట్రెజరర్‌గా శివ కొదిత్యాల, జాయింట్ ట్రెజరర్‌గా ఆదిత్య గాదె ప్రమాణస్వీకారం చేశారు.



బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ – పాండురంగా రెడ్డి ( బీఓటీ చైర్), రవికాంత్ మామిడి (బీఓటీ వైస్ చైర్), రమణ లష్కర్ (కోఆర్డినేటర్), సుధాకర్ కలసాని, రోజా ఆడెపు, మాధవి సుంకిరెడ్డి, రామ్ అన్నాది, పవన్ గంగధార, అశోక్ కొండల, రణపాల్ గడ్డం, సత్య పెరికారి, లింగారెడ్డి ఆల్వా, జానకీరామ్ మందాడి ప్రమాణస్వీకారం చేశారు.

ఫౌండేషన్ కమిటీ చైర్మన్‌గా రావు కల్వల, వైస్ చైర్మన్‌గా రఘువీర్ బండారు, సలహాదారులుగా గోలి బుచ్చిరెడ్డి, చంద్ర పోలీస్, ఇంద్రాణి పంచెరుపుల, ఇందూరెడ్డి మందాడి, లోకేశ్ నాయుడు, మాధవి లోకిరెడ్డి, మనోహర్ మోతూరి, రాజేంద్ర మాదాల, రమణ రెడ్డి కృష్టపాటి, వెంకట రమణారెడ్డి మురారి, వేణు భాగ్యనగర్, విజయ్ తొడుపునూరి, విక్రమ్ జనగాం ప్రమాణం చేశారు.

టాసా వెబ్‌సైట్ ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

ఈ వేడుకలో భాగంగా 2024 ఏడాదికి సంబంధించిన కార్యవర్గాన్ని సత్కరించారు. గత కార్యవర్గ అధ్యక్షురాలు రూపా కన్నయ్యగారి, ఫౌండేషన్ కమిటీ చైర్మన్ జానకిరామ్ మందాడి, బీఓటీ చైర్మన్ గోలి బుచ్చి రెడ్డి, సమన్వయకర్త రవికాంత్ మామిడి తదితరులు తమ అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. నూతన కార్యవర్గానికి తమ సలహాలను అందజేశారు.

ఈ సందర్భంగా టీపాడ్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన అజయ్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త కమిటీ తెలంగాణ ప్రవాసుల మధ్య ఐక్యతతో పాటు సాంస్కృతిక పరిరక్షణ, సమాజ సేవను పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీపాడ్ నూతన కార్యవర్గ విజయానికి, సమాజ శ్రేయస్సు కోసం పూజారి శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి.

**-కార్మిక సంఘం ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటానికి పిలుపు.**

**-సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ డిమాండ్.**



**సత్యమేవ జయతే -ఖమ్మం**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి అని సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ లు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజా సంఘాలు కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ల ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం భవనంలో సదస్సు జరిగింది. ఈ సదస్సుకి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణ వెంకటేశ్వరరావు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ లు మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో గతంలో పాలించిన కేసీఆర్ ప్రభుత్వం గానీ ఇ ప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా మీన వేషాలు లెక్క వేస్తా ఉంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చే ముందు మోడీ ప్రభుత్వం కార్మికులకు రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అలాగే నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పేదవారి ఎకౌంట్లలో 15 లక్షల రూపాయలు చొప్పున ఖాతాలో వేస్తామని ఇల్లు లేని పేదవాడికి ఇల్లు కట్టిస్తామని ఎన్నో వాగ్దానాలు చేశాడు మోడీ ప్రభుత్వం కానీ ఇప్పుడు ఆ వాగ్దాలన్నింటినీ తుంగలో తొక్కేసి బూర్జువా బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ఆదానీలకు అంబానీలకు వేలకోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నాడు ఒక పేద రైతు తన పొలంలో పంట వేసుకోవడానికి ఒక లక్ష రూపాయల లోన్ తెచ్చుకుంటే ఆ రైతు పంట పండక గిట్టుబాటు ధర లేక బ్యాంకు రుణం చెల్లించకపోతే బ్యాంకు అధికారులు వెంటనే రైతు ఇంటిని వేలం వేస్తామని బెదిరించడం పొలం వేలవేస్తామని బెదిరించడం జరుగుతా ఉంది కానీ వేల కోట్లు అప్పులు తీసుకొని ఎగనామం పెట్టి ఇతర దేశాలు పారిపోయిన విజయ మాల్యాను గాని నీరవ్ మోడీని గాని అరెస్టు చేయకుండా వాళ్ల రుణాలను కట్టించకుండా వాళ్ళ ఇతర దేశాలకు పారిపోయేటట్లు చేసి అక్కడ జలసాలు చేసేటట్లు చేస్తా ఉంది అంగన్వాడీలకు గాని ఆశా వర్కర్లు గాని ఇంకా ఇతర రంగాల పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 28,000 ఇవ్వాలి కానీ ఆ చట్టాన్ని కూడా అమలు చేయకుండా ఇంకా కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే విధంగా చట్టాలు చేస్తా ఉంది కార్మికులు యూనియన్ సంఘాలు పెట్టనీయకుండా సమ్మెలు చేయకుండా వాళ్ళ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయకుండా రైతుల మీద కార్మికుల మీద దమనకాండ ప్రయోగిస్తా ఉంది. రైతులు గత సంవత్సరం సుమారు సంవత్సరం పాటు తమ హక్కుల సాధనకై తమ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసమై పంటకు గిట్టుబాటు ధర కోసం రైతులు పోరాటానికి దిగితే నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరితే ప్రభుత్వం వెనక్కి తగ్గి మీ హక్కుల్ని తీరుస్తాము అని మాట ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఇంత మటుకు వాటిని అమలు చేయకుండా మళ్లీ నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుంది ఈ మోడీ ప్రభుత్వం .అందుకనే మళ్ళీ రైతులు రోడ్ల మీదకు వచ్చి పోరాటాలు చేస్తా ఉంటే తమ గిట్టుబాటు ధరలు కావాలని నల్ల చట్టాలు రద్దు చేయాలని సుమారు 50 రోజుల నుండి రైతు సంఘం నాయకుడు జగజ్జిత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే కనీసం నిమ్మకు నీరు తినట్టుగా కూడా ఈ మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పట్టించుకోవడమే కాకుండా రైతులపై లాఠీచార్జి భాష్పాయలు నీటి ఫిరంగులు తోటి రైతుల పోరాటాన్ని అణిచివేయాలని చూస్తా ఉంది. అలాగే ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంలో విఫలమైంది అలాగే వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని ఆహామీని అమలు చేయలేదు. అలాగే రైతు భరోసా రైతులకు 15వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలలో ప్రకటించి వాటిని అమలు చేయకుండా సమయాన్ని పెంచుకుంటూ పోతావుంది వీటన్నిటిమీద రాబోవు కాలంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని రైతులను కలుపుకొని వ్యవసాయ కూలీలను కలుపుకొని కార్మికులను కలుపుకొని హక్కుల కోసం పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు , రైతు సంఘం జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు,వై విక్రం , మెరుగు సత్యనారాయణ, భూక్య శ్రీనివాసరావు,ఎం ఏ జబ్బర్ , షేక్ . వివి మీరా, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య , బండారు యాకయ్య,బోడ పట్ల సుదర్శన్, ఎస్ నవీన్ రెడ్డి, బత్తిని ఉపేందర్, షేక్ నాగులమీ రా , 35 వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, 31 డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, యర్రా మల్లికార్జున్, వజేనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్.. ఇక ప్రీమియం ట్రైన్లలో ప్రయాణానికి గ్రీన్‌సిగ్నల్..!



**సత్యమేవ జయతే –** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. రైల్వే మంత్రిత్వ శాఖ లీవ్ ట్రావెల్ కన్సెషన్ ను విసర్తిస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ప్రభుత్వ ఉద్యోగులు 385 ప్రీమియం ట్రైన్లలో ప్రయాణించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో వందే భారత్, హమ్‌సఫర్, తేజస్, రాజధాని, శతాబ్ది, దురంతో రైలు ఉన్నాయి. ప్రస్తుతం 136 వందే భారత్ రైళ్లు, 97 హమ్‌సఫర్, ఎనిమిది తేజస్ రైళ్లు, రాజధాని, శతాబ్ది, దురంతో వంటి 144 రైళ్లు ఉండగా.. వీటిలో ప్రయాణం చేయవచ్చని చెప్పింది. రాజధాని, శతాబ్ది, దురంతో కేటగిరీలోని 144 ప్రస్తుత రైళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే విలాసవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నారు. తాజాగా నిర్ణయంతో దేశంలోని అన్ని జోన్లలోని 385 రైళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఎల్‌టీసీ కింద ప్రయాణానికి టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుంటుంది. ఉద్యోగులు ఎల్‌టీసీ కింద స్వస్థలాలు, దేశంలోని ఏదైనా గమ్యస్థానానికి ప్రయాణం చేయొచ్చు. వందే భారత్, తేజస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తక్కువ, మధ్యస్థ దూరంగా ఉండే ప్రయాణాలకు లెవల్ 11 వరకు ఉన్న ఉద్యోగులు చైర్‌కార్ ప్రయాణాలు చేయవచ్చు. లెవల్ 12 అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు ఈ రైళ్లలో ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ప్రయాణానికి అర్హులు. లెవల్ 12, అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు సుదూర ప్రయాణాలకు ఏసీ సెకండ్ క్లాస్‌లో ప్రయాణం చేయవచ్చు. లెవల్ 6 నుంచి 11 వరకు ఉన్న ఉద్యోగులు ఏసీ సెకండ్ క్లాస్‌లో.. ఇక లెవల్ 5.. అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగులు ఏసీ థర్డ్ క్లాస్‌లో ప్రయాణాలు చేయొచ్చని వివరించింది. ఇదిలా ఉండగా లీవ్ ట్రావెల్ కన్సెషన్ ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు సంవత్సరాల వ్యవధిలో దేశంలోని ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. ఇందులో రాయితీ ఇస్తారు. ఉద్యోగులు ప్రతి రెండేళ్లకోసారి స్వస్థలాలు, దేశంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు.

## కామవ్వ మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్**కంగ్టి మండలం ముర్కుంజల్ గ్రామం లో కామవ్వ మాత విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆశీస్సులు పొందినారు వారికీ గ్రామస్థులు శాలువా తో సన్మానం చేశారు వారి వెంట మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్.వైద్యనాథ్. ఉత్తమ్ రావ్. మల్గొండ, సాయి గొండ, పుడ్లిక్ గొండ తదితర నాయకులు పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు

## తెలంగాణలో ఘోర విషాదం..లోయలో పడిన వాహనం



**సత్యమేవ జయతే – అదిలాబాద్** అదిలాబాద్ : తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అదిలాబాద్ జిల్లాలో జరిగిన ఈ దారుణ ప్రమాదంలో ఇద్దరు భక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 47 మంది యాత్రికులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడి హాత్నూర్ మండలం సూర్యగూడకు చెందిన 60 మంది యాత్రికులు వాహనంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో కెరిమెరిలోని జంగుబాయి ఆలయానికి వెళ్తుండగా.. అదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండలం మాలెపూర్ ఘాట్ లో వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడింది. వాహనంలో ప్రయాణిస్తున్న 47 మంది యాత్రికులకు తీవ్ర గాయాలు కాగా, ఇద్దరు స్పాట్ లోనే మరణించారు. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారందరినీ రిమ్స్, ఉట్నూర్, నార్నూర్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొద్ది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

## నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా వేములవాడ టౌన్ లో బైక్ ర్యాలీ




**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వీర ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని, అదేవిధంగామైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు.

సత్యమేవ జయతే



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** ఆందోల్ నియోజకవర్గం లోని రేగోడ్ మండల గ్రామంలో ఈరోజు చెన్నయ్య గారి నర్సింలు మాజీ సర్పంచ్ గారి స్మారకార్థం క్రికెట్ టోర్నీ సిజన్ 3 నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే క్రికెట్ మ్యాచ్ లో విజేతలుగా గెలిచిన వారికి ప్రైజ్ మనీ మరియు బహుమతులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ ,రేగోడ్ మాజీ జెడ్పిటిసి యాదగిరి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, నిర్వాహకులు,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఎద్దుల రాములు గారి దశదిన కర్మకు హాజరై, నివాళులర్పించిన: దాసరి ఉష గారు బీఆర్ఎస్ యంగ్ %డ% డైనమిక్ లీడర్.





**సత్యమేవ జయతే – పెబ్బారు** పెబ్బేరు: పట్టణ కేంద్రానికి చెందిన లిఎద్దుల రాములు గారు పెబ్బేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ గారి నాన్న మరణించిన విషయం తెలిసిందే ఈ రోజు వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటం వద్ద నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు మరియు అరుణ క్వీన్ గారు.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు గంధం రాం చందర్, గుడిసె వేణు, గడ్డం మహేష్, గంధం అరుణ్ కుమార్, గాడిముడి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.గుడిసె వేణు బీఆర్ఎస్ యువ నాయకులు పెబ్బేరు టనాగర్ కర్నూలు పార్లమెంట్ ఊ

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**సత్యమేవ జయతే– పటాన్చెరువు** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఆదివారం నాడు లక్డారం గ్రామ శివారులో ఉన్న క్వారిలలో నడిచే టిప్పర్ లో ఓనర్లు మరియు డ్రైవర్లకు పటాన్ చెరు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి కింది అంశాలపై అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు.

1. అతి వేగంగా టిప్పర్ లను నడపరాదు,
2. మద్యం సేవించి వాహనాలు నడపరాదు
3. ఓవర్ లోడ్ ను తీసుకెళ్ళరాదు,
4. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు,
5. లోడ్ లారీల మీద గ్రీన్ మ్యాట్ కచ్చితంగా వేయాలి,
6. సంబంధిత పత్రాలు కలిగి ఉండాలి(లైసెన్సు, ఇన్సూరెన్స్)
7. రోడ్డు ప్రమాదాల వలన కలిగే ప్రాణ నష్టాలు, మరియు తదనంతర పర్యవసానాలు.

ఇట్టి కార్యక్రమంలో పటాన్ చేరు పోలీసు స్టేషన్ సిబ్బంది మరియు ఓనర్లు, డ్రైవర్లు కలిపి 250 మంది, సుమారు 150 వరకు టిప్పర్లు పాల్గొన్నారు.

# గంగారాం మండల కేంద్రములో పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క











**నిత్యం శాంతిభద్రతలతో క్షణం తీరిక లేకుండా ఉండే రక్షభటులు**

**ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కూడా మా కర్తవ్యం**

**అంటూ ఆదివాసి గిరిజన గూడెంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయటంసంతోషకరం**

**శభాష్ పోలీస్ అని అభినందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క**

**సత్యమేవ జయతే/మహబూబాబాద్** మెహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లో తట్టు గ్రామాలకు కనీసం రవాణా సౌకర్యం లేని గ్రామాల ప్రజలు పలు అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక వైద్యం చేయించుకోలేక జబ్బులతో ఇంటి వద్దనే మంచానా పడుతున్నారని గమనించిన స్థానిక పోలీసులు జిల్లా పోలీస్ ఉన్నత అధికారి %ఙూ% రాం నాథ్ కేకెన్ కు సమాచారం ఇవ్వటంతో స్పందించిన సదరు పోలీస్ అధికారి అన్ని రకాల అనారోగ్యాలకు వైద్యం అందించే ప్రత్యేక వైద్యులతో మెగా వైద్య శిభీరాన్ని ఏర్పాటు చేసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా, దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా




ప్రారంభింపజేశారు , ఈ వైద్య శిభిరంలో రోగ నిర్ధారణతో పాటు వారికి తగిన వైద్యంతో పాటు ఉచిత మందులు అందించారు, మరియు దీర్ఘకాలిక జబ్బులతో బాధ పడే బాదితులకు పట్టణాల్లోని ప్రభుత్వ పెద్ద ఆసుపత్రులకు రేఫర్ చేశారు, శిభిరంలోనే ముందుగా మంత్రి సీతక్క కంటి పరీక్షతో పాటు బీపీ పరీక్షలు చేయించుకొన్నారు, తదుపరి జిల్లా %ఙూ% కూడా వైద్య పరీక్షలు చేయించుకొన్నారు, అనంతరం మంత్రి వర్యులు సీతక్క గారు మాట్లాడుతూ ఎవరైనా దీర్ఘకాలిక జబ్బులతో ఇబ్బందులు ఎదుర్కొనే వారు పట్టణ ప్రాంతాల్లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు వెళ్తే ప్రభుత్వం తరపున నేను ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేక శ్రద్ధతో %ూజ% ద్వారా ప్రభుత్వ వైద్య సహాయం అందిస్తామని సూచించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, అదే విధంగా స్థానిక ప్రజలకు మంత్రి సీతక్క చలి తీవ్రతను తట్టుకోవటానికి ప్రత్యేక రగ్గులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత ప్రమాణాలతో చెరువు శాశ్వత నిర్మాణ పనులు చేయాలి

**అధికారులు పనులను పర్యవేక్షించాలి**

**చేపంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటిపారుదల %డ**

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**





**సత్యమేవ జయతే– వెంకటాపూర్** నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా వేంకటా పూర్ మండలం లోని లక్ష్మీ దేవి పేట గ్రామంలో 2 కోట్ల 86 లక్షల రూపాయల తో మంజూరు అయిన మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి వర్యులు సీతక్క

ఈ సందర్భంగా మాట్లాడుతూ

గత రెండు ఏళ్ల క్రితం అకాల వర్షాల తో మారేడు గుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణ నష్టం తో పంటలు కూడా పూర్తి గా దెబ్బతీయడం జరిగింది

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలి లేక పోతే అధికారుల పై చర్యలు తీసుకుంటామని

ఈ వర్ష కాలం లోపు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని మంత్రి అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఐఎఎస్ గారు మరియు ఏఎస్పీ ఏటూరు నాగారం,సంబంధిత అధికారుల తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కల్తీ ఆహారపదార్థాలు అమ్మితే కఠినమైన చర్యలు. బేకిరీలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు. - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,




**సత్యమేవ జయతే –వికారాబాద్** నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం జిల్లా టాస్క్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, %హ×% ప్రశాంత్ వర్ధన్ మరియు సిబ్బంది వికారాబాద్ పట్టణం లోని కేక్ %డ% బేకర్స్ మరియి ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిధిలలోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీలలో దాడులు నిర్వహించి గడువు ముగిసిన, అశుభ్రంగా ఉన్న మరియు సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపినా బేకరీ ఐటమ్స్ పట్టుకొని సిజ్ చేయడం జరిగింది. కేక్ %డ% బేక్స్ యజమాని మనష్ మరియు ధరూర్ లోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీ యజమాని సచిన్ లను అదుపులోకి తీసుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసులు నమోదు చేశారు టాస్క్ ఫోర్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఇట్టి దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు

జిల్లాలో ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే కల్తీ, కెమికల్ కల్పిన ఆహార పదార్థాలు అమ్మిన, వాటిని ప్రోత్సహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలు బయటి పదార్థాలు కొనే ముందు, తినే ముందు అవి కల్తీవా, ఏదైనా కిమికల్ కలిసిందా అని గ్రహించాలని ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఆంజనేయులు ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలియపారు

# ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కల్తీ ఆహారపదార్థాలు అమ్మితే కఠినమైన చర్యలు. బేకిరీలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు. - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,



**సత్యమేవ జయతే –వికారాబాద్** నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం జిల్లా టాస్క్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, %హ×% ప్రశాంత్ వర్ధన్ మరియు సిబ్బంది వికారాబాద్ పట్టణం లోని కేక్ %డ% బేకర్స్ మరియి ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిధిలలోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీలలో దాడులు నిర్వహించి గడువు ముగిసిన, అశుభ్రంగా ఉన్న మరియు సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపినా బేకరీ ఐటమ్స్ పట్టుకొని సిజ్ చేయడం జరిగింది. కేక్ %డ% బేక్స్ యజమాని మనష్ మరియు ధరూర్ లోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీ యజమాని సచిన్ లను అదుపులోకి తీసుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసులు నమోదు చేశారు టాస్క్ ఫోర్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఇట్టి దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు జిల్లాలో ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే కల్తీ, కెమికల్ కల్పిన ఆహార పదార్థాలు అమ్మిన, వాటిని ప్రోత్సహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలు బయటి పదార్థాలు కొనే ముందు, తినే ముందు అవి కల్తీవా, ఏదైనా కిమికల్ కలిసిందా అని గ్రహించాలని ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఆంజనేయులు ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలియపారు

# ఆలోచింపజేసిన సంకల్పం నాటిక













## మహిళా పాత్రధారులతో అద్భుత ప్రదర్శన

**సత్యమేవ జయతే-ఖమ్మం** భక్త రామదాస్ కళాక్షేత్రంలోనెల నెలా వెన్నెల 90వ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన సంచాలనాత్మక నాటిక సంకల్పం ప్రేక్షకులనుఆలోచింపజేసింది.విశాఖపట్నం జాస్మిన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంకల్పం నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. మహిళా పాత్రధారులతో ఆధ్యాంతం ఈ నాటిక కొనసాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఉత్తమ రైతుగా ఎదిగి రైతే దేశానికి రాజని నిరూపించింది. వనం శ్రీముఖి శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను రంజింపజేసింది. తొలుత కీర్తిశేషులు సరళాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్ మాట్లాడుతూ కళలను ప్రోత్సహించాలని అన్నారు. ఎంతో శ్రమ కోర్చి కళారూపాలను తయారు చేస్తున్న కళాకారులను అభినందించారులి . ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ . తిరుమల చార్యులు వనం కృష్ణవేణి నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ మూట మర్రి డాక్టర్ నాగబతిన్ రవి దేవేందర్ సదానందం లక్ష్మీనారాయణ. యాంకర్ మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారులి

# అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు అందించాలి... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**ఎరేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియను చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ పథకాలు అందించాలి.**

**ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ.**

**ఈనెల 21 నుంచి గ్రామసభలు ప్రారంభం.**

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.**

**సత్యమేవ జయతే -సంగారెడ్డి** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఆదివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లోని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు ఎంపీడీవోలు తహసిల్దార్లు నియోజకవర్గం ప్రత్యేక అధికారులతో ఆమె మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ వంటి పథకాలపై, ఈనెల 21 నుండి చేపట్టనున్న గ్రామసభలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్ ఒదించడంజరుగుతుందని,ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభ కి వచ్చి దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు కలెక్టర్ అధికారులు వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామాజిక ,ఆర్ధిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆమె స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా చేసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడంజరుగుతుందని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందని చెప్పారు.ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇంటి యజమాని పేరు మహిళా అయి ఉండాలని, మహిళ యొక్క బ్యాంక్ ఖాతా నెంబరు ఆధార్ నెంబరు ను ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామసభల వద్ద ప్రజల కు మంచి నీరు, కుర్చీలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు




**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ జగద్గురు నరేంద్ర చారి మహారాజ్ సంస్థాన్ ఆధ్వర్యంలో శ్రీ సోస్వరూ సంప్రదాయ జిల్లా సేవా సమితి సంగారెడ్డి జిల్లా (తెలంగాణ) వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, దేవిదాస్,అశోక్ రావు,దత్తు, నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ , ఓం ప్రకాష్,శంకర్ ముదిరాజ్ బసవ, వెంకట్రావు మరియు స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇటీవల మృతిచెందిన కార్యకర్త కుటుంబనికి పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్** సిర్గాపూర్ మండలం పోచాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త పోల్కం విఠల్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి సోదరులు లక్ష్మయ్యకీ వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి అండగా ఉంటామని అధైర్య పడొద్దు అని చెప్పి పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి,వీరయ్య చారి,బాగయ్య,షాదుల్,అంజయ్,భూమయ్యతదితరులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జిల్లా నాయకులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ కు చెందిన జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని ఈరోజు దర్శించుకోవడము జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరడం జరిగింది. వారితో పాటు దర్శించుకున్న వారు న్యాయవాది సంగన్న,మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి,హన్మారెడ్డి ఉన్నారు.

## యాదవ్ సంఘం సభ్యుల ఆధ్వర్యాన సమావేశం




**సత్యమేవజయతే నారాయణఖేడ్** మనుర్ మండల పరిధిలోని బేల్లాపూర్ గ్రామంలో ఈరోజు యాదవ్ సంఘం సభ్యులు కోరిక మేరకు గ్రామానికి విచ్చేసిన:నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క వర్గానికి చెందిన ప్రజలకు అందరికీ న్యాయం జరిగేలా చూస్తున్నామన్నారు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదు కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తించి రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుంది అనంతరం యాదవ్ సంగం సభ్యులు వారికి కావలసిన అవసరాలను మరియు అభివృద్ధి పనులను ఎమ్మెల్యేతో వివరించడంతో వారు కూడా సానుకూలంగా స్పందించి వారు అడిగిన ప్రతి దానిని చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది అనంతరం యాదవ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, నాగ్ గోండా, మాజీ ఎంపీటీసీ దత్తు గౌండ,పి.వెంకట్ రెడ్డి,పీర్ గౌండ,ఇట్టెం దత్తు రెడ్డి,పొత్తుల విఠల్ రెడ్డి,భాస్కర్,మొగుల్ గౌండ, మరియు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మ్యూచువల్ ఫండ్స్‌లో ఎన్ని రకాలున్నాయో తెలుసా.? ఇన్వెస్ట్ చేసే ముందు ఆ జాగ్రత్తలు




ఇటీవల ఎక్కడ చూసినా మ్యూచువల్ ఫండ్స్ గురించే చర్చ జరుగుతోంది. దీర్ఘకాలంలో అత్యధిక రాబడి అందించే వీటిలో పెట్టుబడులు పెట్టడానికి అందరూ ఆసక్తి చూపుతున్నారు. కొంచె రిస్కు ఉన్నప్పటికీ అధిక ఆదాయం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వివిధ రకాల మ్యూచువల్ ఫండ్స్ అందుబాటులో ఉన్నాయి.స్టాక్ మార్కెట్ లో నేరుగా పెట్టబడి పెట్టడానికి అనుభవం లేనివారు వీటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ అనే మూడు రకాల మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు పెట్టవచ్చు. వీటి మధ్య త్డేడాలు, ఇతర అంశాలను తెలుసుకుందాం. సాధారణంగా ఒక కంపెనీ విలువను స్టాక్ మార్కెట్ నిర్ణయిస్తుంది. దాని ఆధారంగా స్టాక్ మార్కెట్ లో లిస్టు చేసిన కంపెనీలను లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ లుగా నిర్ణయిస్తారు. వీటిలో మీ పెట్టుబడికి వచ్చే రాబడి.. మార్కెట్ పరిస్థితులు, ఆర్థిక అంశాలు, ఫండ్ మేనేజర్ వ్యూహం తదితర వాటిపై ఆధార పడి ఉంటుంది.

మార్కెట్ విలువ ఆధారంగా స్టాక్ మార్కెట్ లో లిస్ట్ చేసిన టాప్ 100 కంపెనీలను లార్జ్ క్యాప్ కంపెనీలుగా నిర్ణయిస్తారు. వీటిలోని స్టాక్ లను కొనుగోలు చేసే మ్యూచువల్ ఫండ్స్ ను లార్జ్ క్యాప్ ఫండ్స్ అని పిలుస్తారు. బ్ల్యూచిప్ స్టాక్స్ అని పిలిచే ఈ ఫండ్స్ మంచి ట్రాక్ రికార్డు కలిగి ఉంటాయి వీటి మార్కెట్ విలువ సుమారు రూ.20 వేల కోట్లకు పైగా ఉంటుంది.

మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని టాప్ 100 నుంచి 250 కంపెనీలను మిడ్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటిలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ను మిడ్ క్యాప్ ఫండ్స్ అంటారు. ఈ కంపెనీల మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకూ ఉంటుంది. మిడ్ క్యాప్ కంపెనీలకు మంచి ట్రాక్ ఉంటుంది. అయితే లార్జ్ క్యాప్ కన్నా వీటిలో పెట్టుబడులకు కొంచెం రిస్కు ఎక్కువే.

మార్కెట్ విలువ ఆధారంగా 251వ నంబర్ నుంచి మిగిలిన కంపెనీలను స్మాల్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటి స్టాక్ లను కొనుగోలు చ్టేసే మ్యూచువల్ ఫండ్స్ ను స్మాల్ క్యాప్ ఫండ్స్ అంటారు. వీటి మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల లోపు ఉంటుంది. ఈ కంపెనీలకు పెద్దగా ట్రాక్ రికార్డు ఉండదు. ఇప్పుడప్పుడే పేరు పొందుతున్న కంపెనీలు, స్టార్టప్ కంపెనీలు ఈ విభాగంలో ఉంటాయి. స్మాల్ క్యాప్ ఫండ్స్ బుల్ మార్కెట్ లో మెరుగైన పనితీరును కనబర్చుతాయి. దీర్ఘకాలంలో అధిక రాబడి అందించే అవకాశం ఉంది. కానీ రిస్కు మాత్రం చాలా ఎక్కువగా ఉంటుంది. మిడ్ క్యాప్ ఫండ్స్ గ్రోత్, రిస్క్ ల మధ్య బాలెన్సుగా ఉంటాయి. మితమైన నుంచి అధిక రాబడిని స్థిరంగా అందిస్తాయి. లార్జ్ క్యాప్ ఫండ్స్ తక్కువ రిస్కులో స్థిరమైన రాబడిని తీసుకువస్తాయి.

## వ్యాపారం

# భారత్‌లో వేగంగా ఈవీ రంగం వృద్ధి.. మరో ఐదేళ్లల్లో డబుల్..!



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈవీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ దెబ్బకు దేశాలన్నీ తమ ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలను ఇస్తూ వాటి వినియోగాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ఈవీ రంగం వృద్ధి వేగంగా సాగుతుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.భారతదేశ ఆటోమొబైల్ రంగం 2030 నాటికి రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల గూగుల్, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ)కు సంబంధించిన థింక్ మొబిలిటీ నివేదికలో 2030 నాటికి మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేశారు. ముఖ్యంగా అదే స్థాయిలో ఈవీ మార్కెట్ కూడా పెరుగుతుందని చెబుతున్నారు. భారతదేశ ఆటోమొబైల్ రంగం 2030 నాటికి రెట్టింపు అవుతుంది. ఆటో రంగ మార్కెట్ క్యాప్ 2030 నాటికి 600 బిలియన్ల డాలర్లకు మించి ఉంటుంది. ఎలక్ట్రిక్, షేర్డ్, కనెక్టెడ్ మొబిలిటీ వంటి అభివృద్ధి చెందుతున్న ఆదాయ వనరుల కారణంగా 100 బిలియన్ల డాలర్ల వ్యాపారం పెరుగుతుందని కూడా పేర్కొంది. ఈ నివేదికపై బీసీ మేనేజింగ్ డైరెక్టర్ నటరాజన్ శంకర్ మాట్లాడుతూ భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ పరిశ్రమగా ఉందన్నారు. రాబోయే కొన్నేళ్లలో భారత్‌లో మరిన్ని మార్పులు రానున్నాయి. ఈవీ డిజిటల్, ఏఐ రంగాల్లో ప్రపంచ ఆవిష్కరణ భారత్‌లో ఈవీ రంగ వృద్ధికి కారణమవుతాయని పేర్కొన్నారు.

నివేదిక ప్రకారం దేశ ఆటో పరిశ్రమ వృద్ధికి ఈవీ చాలా దోహదపడింది. ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్స్ (ఈ4డబ్ల్యూ), ఎలక్ట్రిక్ టూ-వీలర్స్ (ఈ2డబ్ల్యూ) మధ్య విభిన్నమైన ప్రాధాన్యతలతో ప్రతి ముగ్గురు కొనుగోలుదారులలో ఒకరు ఈవీ వాహనాలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నారు. ఈ4డబ్ల్యూ కొనుగోలుదారులు అధిక సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తారు. అదే సమయంలో ఈ2డబ్ల్యూ కస్టమర్‌లు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్లు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. అలాగే బీసీజీ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ జానకిరామన్ ప్రజల అవసరాల గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న కంపెనీలు డిమాండ్‌కు అనుగుణంగా కార్లను తయారు చేయాల్సి ఉంటుందన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ టెక్నాలజీ, ఏఐ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా కంపెనీలు వాహనాలను యూజర్ ఫ్రెండ్లీగా మార్చాలని సూచిస్తున్నారు. గూగుల్ ఇండియా ఓమ్నీ-ఛానల్ బిజినెస్ డైరెక్టర్ భాస్కర్ రమేష్ ఈ నివేదికపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారతదేశ ఆటో మొబైల్ పరిశ్రమలో పెనుమార్పు వస్తోందని ఇది మొత్తం పర్యావరణ వ్యవస్థను పునర్నిర్వచించిందని అన్నారు. జెన్ జెడ్, మహిళల నేతృత్వంలో డిజిటల్ షాపింగ్ పెరుగుతుందని, దాంతో పాటు లాభాలను ఆర్జించడానికి కస్టమర్ ప్రాధాన్యతలను మార్చడానికి కొత్త మార్గాలు అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరిస్తున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. గాయంతో స్టార్ ప్లేయర్ ఔట్?




ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా సన్నద్ధమైన సంగతి తెలిసిందే. అంతకుముందు శ్రీలంక జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియాకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ గాయపడ్డాడు. దీంతో ఈ పర్యటనకు ముందే పీకల్లోతు కష్టాల్లో పడింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా సన్నద్ధమైంది. ఫిబ్రవరి 22న లాహోర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టు తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు, ఆస్ట్రేలియా జట్టు రెండు టెస్టులు, రెండు వన్డేల సిరీస్ కోసం శ్రీలంకలో పర్యటించనుంది. దీని కారణంగా ఆస్ట్రేలియా జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. ఈ పర్యటనలో గాయపడిన పాట్ కమిన్స్ స్థానంలో కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్ కూడా గాయపడ్డాడు.

చీలమండ గాయంతో బాధపడుతున్న కమిన్స్ స్థానంలో శ్రీలంక పర్యటనలో స్మిత్ జట్టుకు నాయకత్వం వహించాడు. జనవరి 29 నుంచి శ్రీలంకతో ఆస్ట్రేలియా తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. అయితే, అంతకు ముందు స్మిత్ గాయపడ్డాడు. బిగ్ బాష్ లీగ్ సందర్భంగా స్మిత్ మోచేయికి గాయం కావడంతో శ్రీలంకతో సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా ఆందోళన చెందుతోంది. స్మిత్‌కు మోచేతి సమస్య కారణంగా ఇబ్బంది పడినట్లు హిస్టరీ ఉందనే సంగతి తెలిసిందే. సిడ్నీ థండర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరపున ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతని కుడి చేతికి తగిలింది. 2019 సంవత్సరంలో, గాయం కారణంగా అతనికి శస్త్రచికిత్స జరిగింది. ఈ గాయం కారణంగా, దుబాయ్‌లోని జట్టు శిక్షణా శిబిరానికి స్మిత్ వెళ్లడం వాయిదా పడింది.

ఎందుకంటే, అతను నిపుణుల నుంచి తదుపరి సలహా తీసుకోనున్నాడు. అతను ఈ వారంలోనే బయలుదేరే అవకాశం ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది.ఒకవేళ గాయం కారణంగా స్మిత్ శ్రీలంకతో టెస్టు ఆడలేకపోతే.. ట్రావిస్ హెడ్‌కి తొలిసారి టెస్టు కెప్టెన్‌గా మార్గం తెరుచుకుంటుంది. ఈ టూర్‌లో లెఫ్టార్మ్ స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమన్ ఆడగలడని ఆస్ట్రేలియా భావిస్తోంది. అయితే, అతను గత వారం కుడి బొటనవేలులో ఫ్రాక్చర్‌తో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆస్ట్రేలియా-శ్రీలంక జట్ల మధ్య జనవరి 29 నుంచి గాలెలో తొలి టెస్టు, ఫిబ్రవరి 6 నుంచి రెండో టెస్టు జరగనుంది. ఆ తర్వాత రెండు వన్డే మ్యాచ్‌లు ఫిబ్రవరి 12, 14 తేదీల్లో కొలంబోలో జరగనున్నాయి.

## క్రీడలు

# ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ జట్టును ఇంకా ఎందుకు ప్రకటించలేదు.. కారణం ఏంటంటే?



వచ్చే నెలలో పాకిస్థాన్, యూఏఈ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లలో ఏడు జట్లు తమ జట్టును ప్రకటించాయి. కానీ, పాకిస్తాన్ జట్టును ఇంతవరకు ప్రకటించలేదు. అందుకు గల కారణం తాజాగా బయటకు వచ్చింది.వచ్చే నెలలో పాకిస్థాన్, యూఏఈ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లలో ఏడు జట్లు తమ జట్టును ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోపీకి జట్లు ప్రకటించేందుకు జనవరి 12 చివరి తేదీగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. భారత్, పాకిస్థాన్ మినహా ఆరు జట్లు గడువుకు ముందే తమ జట్టులను ప్రకటించాయి. 15 మంది సభ్యులతో కూడిన టీమిండియా జట్టును బీసీసీఐ నిన్న ప్రకటించింది. అంతకుముందు ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లను ప్రకటించాయి. ఇప్పుడు అందరూ పాకిస్థాన్ జట్టు కోసం ఎదురుచూస్తున్నారు. జట్టు ప్రకటనలో పాకిస్థాన్ ఎందుకు జాప్యం చేస్తుందనే దానిపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.పాకిస్థాన్ జట్టు ప్రకటన ఆలస్యం కావడానికి సైమ్ అయూబ్ కూడా ఒక కారణం అని తెలుస్తోంది. వాస్తవానికి, అతను దక్షిణాఫ్రికా పర్యటనలో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో చీలమండకు గాయమైంది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని లండన్‌కు పంపింది. అతను తన గాయాన్ని సర్జన్ పరీక్షించాడు. లండన్‌లోని ఇద్దరు ప్రముఖ ఆర్థో సర్జన్లు, డాక్టర్ డేవిడ్ రెడ్‌ఫెర్న్, లక్కీ జయశీలన్‌లు అతనిని పరీక్షించారు. ఇటువంటి పరిస్థితిలో అయూబ్ కారణంగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు జట్టు ప్రకటనను ఆలస్యం చేస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి అతడు ఫిట్‌గా ఉండాలని బోర్డు కోరుతోంది.ఫిబ్రవరి 19న న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ జట్టు తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా పాకిస్థాన్ రంగంలోకి దిగనుంది. ఇటువంటి పరిస్థితిలో, అయూబ్ పాక్ జట్టు %శ%-కారకంగా నిరూపించే ఛాన్స్ ఉంది. దీంతో బోర్డు అతనిని జట్టు నుంచి బయట ఉంచేందుకు ఇష్ట పడడం లేదు. ప్రస్తుతం అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 9 వన్డే మ్యాచ్‌లలో, అతను 64.37 సగటుతో 515 పరుగులు చేశాడు. అతను గత ఏడాది నవంబర్‌లో తన అరంగేట్రం చేశాడు. డిసెంబర్ 2024 లో తన చివరి %ాణ×% మ్యాచ్ ఆడాడు. సుమారు ఒకటిన్నర నెలల్లో గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు సాధించాడు.

# సామాన్యులకు బడ్జెట్ ఎందుకు ముఖ్యం.. మంత్రి నిర్మలమ్మ అంచనాలు ఏంటి?



ప్రజల జీవితాన్ని సులభతరం చేసేందుకు పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది కాకుండా, మీడియా కథనాల ప్రకారం.. ఆదాయపు పన్నుకు సంబంధించిన నిబంధనలను కూడా ప్రభుత్వం మార్చవచ్చు. తద్వారా ఈ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు..కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. దీనిలో దేశవ్యాప్తంగా ప్రజలు, యువత, రైతులు, మహిళలు, వ్యాపారవేత్తలు అభివృద్ధిని ఆశిస్తున్నారు. జిడిపి వృద్ధి రేటు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు. దీనిని ఎదుర్కోవడం ప్రభుత్వానికి పెద్ద సవాలు. అయితే వీటన్నింటి మధ్య సామాన్యులు అంటే మధ్యతరగతి వారు బడ్జెట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రభుత్వ బడ్జెట్ 2025పై మధ్యతరగతి ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు. మెరుగైన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నారు. మెరుగైన విద్య, భద్రత కూడా ఆశిస్తున్నారు.2025 బడ్జెట్‌లో ప్రభుత్వం ఏం ప్రకటించనుంది? భారతదేశం ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా విడుదల చేసిన డేటా దేశానికి ఆందోళన కలిగిస్తుంది. గత త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి 5.4 శాతానికి చేరుకుంది. వినియోగం కూడా తగ్గింది. మధ్యతరగతి ప్రజలలో విపరీతమైన వినియోగం ఉంది. అధిక ద్రవ్యోల్బణం రేట్లు సబ్బు నూనె నుండి కార్ల వరకు అన్నింటి ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల బడ్జెట్ నుండి మధ్యతరగతి అతిపెద్ద నిరీక్షణ పన్నులలో కోత, తద్వారా వారు తక్కువ ఖర్చు చేయాలి. అలాగే వారి ఆదాయంలో కొంత ఆదా చేయాలి.

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి, వినియోగాన్ని పెంచడానికి సంవత్సరానికి రూ. 15 లక్షల వరకు సంపాదించే వ్యక్తులపై పన్ను తగ్గింపును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇదే జరిగితే లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలుగుతుంది. ఇంకా పన్ను చెల్లింపుదారులకు ప్రాథమిక మినహాయింపు పరిమితిని కనీసం రూ. 50,000కి పెంచవచ్చు.

ప్రజల జీవితాన్ని సులభతరం చేసేందుకు పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది కాకుండా, మీడియా కథనాల ప్రకారం.. ఆదాయపు పన్నుకు సంబంధించిన నిబంధనలను కూడా ప్రభుత్వం మార్చవచ్చు. తద్వారా ఈ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు.దేశ జిడిపి గణాంకాలు గతంలో చాలా నిరాశాజనకంగా ఉన్నాయి. ఇది కూడా ప్రభుత్వానికి ఆందోళన కలిగించే అంశంగా మారింది. కొత్త రంగాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ నిరుద్యోగం మాత్రం పెరుగుతోంది. ప్రభుత్వం 2024 బడ్జెట్‌లో ఉపాధి కోసం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం వంటి పథకాలను ప్రారంభించింది. ఈ బడ్జెట్‌లో కూడా ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు, ఉపాధి రంగాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందని భావిస్తున్నారు.

# కొత్త బడ్జెట్లో రైల్వేకు కేటాయించే నిధులెన్ని..? గతంలో కంటే ఎక్కువ..!



భారతీయ రైల్వే వ్యవస్థ ఆధునీకరణ శరవేగంగా జరుగుతోంది. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త లైన్ల నిర్మాణం, రైళ్ల ఏర్పాటు చేస్తున్నారు. అలాగే వేగవంతమైన ప్రయాణం చ్ఛేసేందుకు వీలుగా ట్రాక్ లను తీర్చిదిద్దుతున్నారు. ప్రతి ఏటా పార్లమెంటులో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో ఇలాంటి ఆధునీకరణ పనులకు నిధులు కేటాయిస్తారు. ప్రస్తుతం దేశంలో కేంద్ర బడ్జెట్ పై విపరీతమైన చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈసారి భారతీయ రైల్వేకు ఎన్ని నిధులు కేటాయిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.రైల్వే వ్యవస్థ నవీకరణ పనులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాయమందిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.62 లక్షల కోట్లను కేటాయించింది. వీటిలో దాదాపు 70 శాతానికి పైగా నిధులను రైల్వే వినియోగించుకుంది. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి, ఆర్యూబీలు/ఆర్వోబీల నిర్మాణం, రైల్వే లైన్ల పొడిగింపు, నారోగేజ్ ను బ్రాడ్ గేజ్ గా మార్చడం, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, మౌలిక సదుపాయాల కల్పనకు వీటిని ఖర్చుచేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదంపూర్ %-% బారాముల్లా రైలు లింక్ (యూఎస్బీఆర్ఎల్) ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా గొప్ప మైలురాయిని సాధించింది. హై స్పీడ్ రైలు (హెచ్ఎస్ఆర్) విభాగంలో గణనీయమైన ప్రగతిని చూసింది. ముంబై- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి 50 కిలోమీటర్ల పొడవైన కారిడార్ విద్యుద్దీకరణను ప్రారంభించింది. ఏటీపీ సిస్టమ్ అప్ గ్రేడ్ వెర్షన్ అయిన కవాచ్ 4.0ను విడుదల చేసింది. అలాగే లోకోమోటివ్, ప్యాసింజర్ కోచ్ ఉత్పత్తి చేపట్టింది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటిన పార్లమెంటులో యూనియన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈసారి రైల్వేకు మరిన్ని నిధులు పెంచాలని భారతీయ రైల్వే మాజీ జనరల్ మేనేజర్ దేవీ ప్రసాద్ దేశ్ అభిప్రాయపడ్డారు. ఈ బడ్జెట్ లో రూ.3.5 లక్షల కోట్లు కేటాయించాలని కోరుతున్నారు. అంటే గత బడ్జెట్ తో పోల్చితే మరో 20 శాతం ఎక్కువ ఉండాలన్నారు. దీనివల్ల కొత్త హై స్పీడ్ కారిడార్, కవాచ్, కొత్త ట్రాక్ ల నిర్మాణం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే అవకాశం కలుగుతుందన్నారు.

కొత్త బడ్జెట్ లో కేటాయించిన నిధులతో రైల్వే ఈ కింది తెలిపిన పనులను ప్రాధాన్యం ఇవ్వనుంది. ప్రయాణకులకు వసతులు, కొత్త లైన్ల నిర్మాణం తదితర అనేక పనులు చేపట్టనుంది. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటి గురించి తెలుసుకుందాం.

%ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన ధ్రువంగా భారత్..

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు 6 వేల కిలోమీటర్ల కొత్త ట్రాక్ ల జోడింపు.

బ్యాక్ లాగ్ ను క్లియర్ చేయడం, ట్రాక్ ల పునరుద్దరణ, వంతెనల నిర్మాణం, పాత వాటిని మెరుగుపర్చడం, సిగ్నలింగ్ అప్ డేట్.

సున్నిత మైన ప్రాంతాలలో భద్రతను మెరుగుపర్చడం కోసం నిఘా, డ్రోన్ సాంకేతికతను తీసుకురావడం.2025-26 లో పది వందే భారత్ స్లీపర్ రైళ్లు నడిపేందుకు చర్యలు

# గ్యాస్ సిలిండర్లు పేలడంతో మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం..



త్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. కుంభమేళాలోని ఓ శిబిరంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి భారీగా వ్యాపించాయి. మంటలు ఎగసిపడుతుండటం వల్ల భక్తులు భయాందోళనలకు గురయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు.ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో ఆదివారం సాయంత్రం సెక్టార్ 19 క్యాంప్‌సైట్ ప్రాంతంలో రెండు మూడు సిలిండర్లు పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా వేదిక వద్ద ఇప్పటికే నిలిపి ఉంచిన అనేక అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. స్థానిక అధికారులు, పోలీసులు, అగ్నిమాపక శాఖల సమన్వయంతో వెంటనే ప్రయత్నాలు ప్రారంభించి, స్వల్ప వ్యవధిలో విజయవంతంగా మంటలను ఆర్పారు. ప్రాథమిక నివేదికల ప్రకారం, క్యాంప్ సైట్‌లో మంటలు చెలరేగాయి, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అనేక గుడారాలను మంటల్ని చుట్టుముట్టాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బందికి సహాయం చేసింది. అనేక గుడారాలు మంటల్లో బూడిదయ్యాయి.చుట్టుపక్కల గుడారాల్లో నివసిస్తున్న ప్రజలను భద్రత కోసం ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం జరగలేదని.. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు.మహా కుంభ్ 2025 అధికారిక %శ% హ్యాండిల్ ఘటనపై పోస్ట్ చేసింది, "చాలా విచారకరం! చమహాకుంభ్ వద్ద జరిగిన అగ్నిప్రమాదం ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిపాలన యంత్రాంగం తక్షణ సహాయ, రెస్క్యూ ఆపరేషన్‌లను అందిస్తోంది. ప్రతి ఒక్కరి భద్రత కోసం మేము గంగను ప్రార్థిస్తున్నాము" అని రాసుకొచ్చింది.ఇదిలావుండగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ప్రత్యక్ష సాక్షులను, అధికారులను అడిగి ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. అగ్నిప్రమాదానికి గురైన వారికి సహాయం అందించాలని సీనియర్ అధికారులకు సూచించారు.

## 50 యేళ్లుగా పదునైనా ముళ్లపాన్పుపైనే పవళింపు..

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభ మేళకు దేశ విదేశాల నుంచి యాత్రికులు తరలివస్తున్నారు. అయితే ఇక్కడ పుణ్య స్నానాలు ఆచరించేందుకు వస్తున్న భక్తులను అక్కడి విచిత్ర వేషధారణలో ఉన్న రకరకాల బాబాలు, సాధువులు అమితం అకట్టుకుంటున్నారు. తాజాగా ఓ బాబా ఏకంగా పదునైన ముళ్లపై పడుకుని అందరిని అబ్బురపరుస్తున్నాడు.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 'మహా కుంభమేళా' భక్తజన సందోహంతో కోలాహలంగా ఉంది. ఈ మహా కుంభమేళాకు దేశ నలుమూలల నుంచి రకరకాల బాబాలు, సాధువులు తరలివస్తున్నారు. ఈ మతపరమైన కార్యక్రమానికి హాజరైన యాత్రికులను ఆకట్టుకుంటుంది మాత్రం అక్కడి వింత విలక్షణతను చాటుతున్న రకరకాల సాధువులు. ఒకరు తలపై బార్లీ పంట సాగుచేస్తుంటే.. మరొకరేమో సంవత్సరాలుగా స్నానమే చేయలేదు. 45 కిలోల బరువున్న రకరకాల రుద్రాక్షలు ధరించిన వారు మరొకరు..



ఇలా చెప్పుకుంటే పోతే లిస్టు కాస్తపెద్దగానే ఉంటుంది. అయితే తాజాగా 'కాంటే వాలే' బాబాగా పిలువబడే మరో బాబా అందరి దృష్టిని ఆకర్షించాడు. అసలు ఆ బాబాకు 'కాంటే వాలే' బాబా అనే పేరు ఎందుకు వచ్చిందో.. ఆయనెవరో ఆ వివరాలు ఇక్కడ చూద్దాం..నిజానికి.. 'కాంటే వాలే' అసలు పేరు రమేష్ కుమార్ మాంఝీ. ఆయన స్పెషాలిటీ పదునైన ముళ్ల పాన్పుపై అలవోకగా పడుకోవడం. అవును.. అతడు పూల పాన్పు మాదిరి.. అతడు పదునైన ముళ్లపాన్పుపై పడుకుంటాడు. గత 40 నుంచి 50 సంవత్సరాలుగా అతడి ముళ్ల మీదనే పవలిస్తున్నాడు మరి. తన ఆధ్యాత్మిక క్రమశిక్షణ గురించి కాంటే వాలా బాబా మాట్లాడుతూ.. 'నాకు ముళ్ల పాన్పుపై పడుకునే శక్తిని, జ్ఞానాన్ని అందించిన ఆ ఆది గురువుకు నేను ఎల్లవేళలా కృతజ్ఞుడను. ఎటువంటి బాధ లేకుండా దీన్ని చేయడానికి భగవంతుడి మహిమే. నిజానికి ఇలా ముళ్లపై పడుకోవడం నా శరీరానికి ఎలాంటి హానీ కలిగించదు. బదులుగా మేలు చేస్తుందని' బాబా అంటున్నారు.ఇక ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాలో ముళ్లపాన్పుపై పడుకున్న ఈ బాబాని చూడటానికి ఎంతో మంది భక్తులు క్యూ కడుతున్నారు.

## 2025 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను చట్టం మారుతుందా? ప్రభుత్వం కొత్త బిల్లు ప్రవేశపెట్టనుందా?




కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని పార్లమెంటు బడ్జెట్ సెషన్‌లో ప్రవేశపెడతామని సంబంధిత వర్గాల ద్వారా సమాచారం. ఇది కొత్త చట్టం, ప్రస్తుత చట్టానికి సవరణ కాదు. ప్రస్తుతం చట్టం ముసాయిదాను న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోంది. బడ్జెట్ సెషన్..2025 బడ్జెట్‌లో కొత్త ఆదాయపు పన్ను బిల్లును తీసుకురావడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అంటే దేశంలోని 64 ఏళ్ల ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టం మారవచ్చు. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టాన్ని సులభతరం చేయడం, అర్థమయ్యేలా చేయడం, పేజీల సంఖ్యను దాదాపు 60 శాతం తగ్గించడం ఈ కొత్త బిల్లు లక్ష్యం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై బడ్జెట్‌లో ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961పై ఆరు నెలల్లో సమగ్ర సమీక్షను ప్రకటించారు. దీనికి సంబంధించి ఎలాంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయో తెలుసుకుందాం.కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని పార్లమెంటు బడ్జెట్ సెషన్‌లో ప్రవేశపెడతామని సంబంధిత వర్గాల ద్వారా సమాచారం. ఇది కొత్త చట్టం, ప్రస్తుత చట్టానికి సవరణ కాదు. ప్రస్తుతం చట్టం ముసాయిదాను న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోంది. బడ్జెట్ సెషన్ రెండవ భాగంలో దీనిని పార్లమెంటులో ప్రవేశపెట్టవచ్చు. బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. మొదటి భాగం (జనవరి 31-ఫిబ్రవరి 13) లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత 2024-25 ఆర్థిక సర్వే సమర్పిస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్నారు. మార్చి 10న పార్లమెంటు తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతుంది.

ంత్రి సీతారామన్ బడ్జెట్ ప్రకటన తర్వాత %జదీఱ% సమీక్షను పర్యవేక్షించడానికి, ఆదాయపు పన్ను చట్టం, 1961 సమగ్ర సమీక్ష కోసం చట్టాన్ని సంక్షిప్తంగా స్పష్టంగా, సులభంగా అర్థం చేసుకోవడానికి అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. ఇది వివాదాలు, వ్యాజ్యాలను తగ్గిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు ఎక్కువ పన్ను ఖచ్చితత్వాన్ని అందిస్తుంది. అదనంగా చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 ప్రత్యేక సబ్‌కమిటీలను ఏర్పాటు చేశారు.నిబంధనలు, అధ్యాయాలలో గణనీయమైన తగ్గింపు ఉంటుందని, వాడుకలో లేని నిబంధనలు తొలగించబడతాయని వర్గాలు తెలిపాయి. ఆదాయపు పన్ను చట్టం, 1961లో ప్రస్తుతం వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను, భద్రతా లావాదేవీల పన్ను వంటి ప్రత్యక్ష పన్నులు కాకుండా బహుమతి, ఆస్తి పన్నుకు సంబంధించి దాదాపు 298 సెక్షన్లు, 23 అధ్యాయాలు ఉన్నాయి. దాదాపు 60 శాతం మేర పన్నును తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. సీతారామన్ తన జూలై 2024 బడ్జెట్ ప్రసంగంలో చట్టాన్ని సంక్షిప్తంగా, స్పష్టంగా, సులభంగా చదవడానికి, అర్థం చేసుకోవడానికి సమీక్ష యొక్క లక్ష్యం అని చెప్పారు. దీనివల్ల వివాదాలు, వ్యాజ్యాలు తగ్గుతాయని, పన్ను చెల్లింపుదారులకు పన్ను ఖచ్చితత్వం లభిస్తుందని ఆయన చెప్పారు. ఇది వ్యాజ్యంలో చిక్కుకున్న డిమాండ్‌ను కూడా తగ్గిస్తుంది. ఆరు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు.

## ఒళ్లంతా విషసర్పాలు.. బుసలు కొడుతోన్న పాములు.. కుంభమేళాకు అఘోరా..!



ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు భక్తుల తాకిడి కొనసాగుతోంది. సాధారణ భక్తజనంతో పాటు సాధు ,సంతువులతో అధ్యాత్మిక నగరి కిటకిలాడుతోంది. మరోవైపు అవాంఛనీయ ఘటనలు జరగకుండా..మరిన్ని చర్యలు చేపట్టారు..పోలీసులు. అయితే తాజాగా ఓ అఘోరా ఒళ్లంతా విష సర్పాలతో కుంభమేళాకు వచ్చినట్లుగా ఓ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా జరుగుతున్న మహా కుంభమేళాకు.. భక్తజన ప్రవాహం కొనసాగుతోంది. ఉత్సవాలకు కోట్లాది మంది భక్తులు, సాధువులు, సన్యాసులు తరలి వస్తున్నారు. మహాకుంభమేళాకు లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు.. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఫిబ్రవరి 26 వరకూ జరగనున్న మహాకుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేసింది. అయితే ప్రస్తుత రద్దీ చూస్తుంటే..ప్రభుత్వం ఊహించిన దానికంటే అధికంగానే భక్తులు కుంభమేళాకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. 144 ఏళ్ల తర్వాత జరుగుతున్న భారీ కుంభమేళా కావడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు.

మహా కుంభమేళాను పురస్కరించుకుని వస్తోన్న భక్తుల తాకిడితో ప్రయాగ్‌రాజ్‌తో పాటు పరిసర ప్రాంతాలూ రద్దీగా మారాయి. శృంగ్వేర్‌పూర్, చిత్రకూట్, వారణాసి, మా వింధ్యవాసిని ధామ్, నైమిశారణ్య, అయోధ్య వంటి పుణ్య క్షేత్రాలకూ సందర్శకుల సంఖ్య భారీగా పెరిగింది. మరోవైపు భారీగా తరలివస్తున్న జనంతో.. శాంతి భద్రతల్ని కాపాడటం ప్రయాగ్ రాజ్ పోలీసులకు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో..అనుమతి లేకుండా కార్యక్రమాలు, ఊరేగింపు, నిరాహారదీక్ష, ధర్నా, ప్రదర్శనలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.కాగా.. దేశంలోని 13 అఖాడాల నుంచి సాధువులు, యోగులు, బాబాలు, అఘోరీలు ఈ కుంభమేళాకు తరలివస్తున్నారు. విదేశాల నుంచి కూడా భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ అఘోరీకి సంబంధించిన షాకింగ్ వీడియో వైరల్‌గా మారడంతో అది చూసిన ప్రజలు షాక్‌కు గురవుతున్నారు. ఒంటి నిండా విషసర్పాలు, పుర్రెలతో ఆయన కుంభమేళాలో హల్‌చల్ చేసినట్లు చెబుతున్నారు. అయితే ఈ వీడియో అక్కడిదేనా అన్న విషయంపై స్పష్టత లేదు.ఈ వీడియో వైరల్ కావడంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఈ అఘోరీ బాబా ఎక్కడి నుంచి వచ్చారు.. ఆయనపై ఉన్న పాములు విషం తీసినవా? విషం తీయకపోయినా కాటు వేస్తే ఆయనకు ఏం కాదా ? అసలు ఇది కుంభమేళాలోనే జరిగిందా..? అని చాలా కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో సందడి చేస్తున్న ఆ వీడియోలో ఆ అఘోరీ బాబాపై ఆ పాములు బుసలు కొట్టడం కూడా చూడవచ్చు. అయితే ఈయన నిజంగానే అక్కడికి వచ్చారా అన్న విషయంపై స్పష్టత లేనప్పటికీ.. వింతైన అఘోరీలు, సాధువులు కుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నారు.